అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 200 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 29 గురువారం ఆగస్టు 2024 పేజీలు: 14 వెల: రూ. 6/-

# టీ కాంగ్రెస్‌లో... బీసీ నినాదం




## రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బీసీలే

## 81 అసెంబ్లీ స్థానాల్లో గెలుపోటములు నిర్ణయిస్తారు

## ఎన్నికల సమయంలో రాజీకయ పార్టీల బీసీ రాగం

## అగ్రవర్ణాలకే సీట్లు, కీలక పదువులు

## 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటూ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 27,** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలప్పుడు అందరి నోటా వినిపించిన మాట.. బీసీలకు ప్రాధాన్యత. అప్పట్లో టికెట్లను ముందే ప్రకటించిన బీఆర్ఎస్.. 22 మంది బీసీలకు సీట్లు ఇచ్చింది. బీఆర్ఎస్ కంటే ఒక సీటు ఎక్కువే బీసీలకు ఇస్తామంది కాంగ్రెస్. అన్నట్టుగానే బీఆర్ఎస్ కంటే ఒక సీటు ఎక్కువే ఇచ్చింది గానీ.. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో 2 సీట్ల చొప్పున 34 అసెంబ్లీ సీట్లను బీసీలకు ఇవ్వలేకపోయింది. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో

మిగతా 2లో

> తెలంగాణ జనాభాలో సగానికి పైగా ఉన్నది బీసీలే. కనీసంలో కనీసం 81 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల గెలుపోటములను బీసీ ఓటర్లే నిర్ణయిస్తారు. అయినా సరే.. ఏ పార్టీ కూడా ఇరవై, పాతికకు మించి సీట్లు ఇవ్వడం లేదు. ప్రతిసారి ఎన్నికలప్పుడే బీసీ నినాదం పుట్టుకొస్తుంది. ఈసారి మాత్రం ఎన్నికలన్నీ అయ్యాక బీసీ నాదం వినిపిస్తోంది.బీసీ నినాదం కంటే.. రెడ్డి సామాజిక వర్గానికే ఎక్కువ ప్రాధాన్యత దక్కుతోందని విమర్శిస్తున్నాయి బీసీ సంఘాలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా రెడ్లకే ఎక్కువ సీట్లు ఇచ్చాయి.

## మిలియన్ మార్చ్ తరహాలో తెలంగాణ తల్లి

# విగ్రహావిష్కరణ మహోత్సవం

- డిసెంబరు 9న లక్షలాది మంది తెలంగాణ బిడ్డల సమక్షంలో వేడుక
- గత పాలకులకు తెలంగాణ తల్లి గుర్తుకురాలేదు...
- మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం
- విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2

పరిపాలనకు గుండెకాయ వంటి సచివాలయ ప్రాంగణంలో డిసెంబరు 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది మంది తెలంగాణ బిడ్డల సమక్షంలో ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు.

## రాసి పెట్టుకో.. తెలంగాణకు అక్కరకు రానివాళ్ల బొమ్మలను తొలగిస్తాం..

- రాజీవ్‌గాంధీ ఒలకబోస్తున్న కపట ప్రేమ అందరికీ తెలుసు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




2

## ఆధారాలు పరిశీలించాకే చర్యలు

- నిబంధనలకు లోబడే కూల్చివేతలు ఉండాలి
- హైడ్రాకు స్పష్టంచేసిన హైకోర్టు

నిబంధనలకు లోబడే కూల్చివేతలు ఉండాలి హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా చేపడుతున్న చర్యలన్నీ చట్ట నిబంధనలకు అనుగుణంగా ఉండాలని హైకోర్టు తేల్చిచెప్పింది.

2



## నా కుటుంబసభ్యుల నిర్మాణాలున్నా కూల్చేస్తా

- బఫర్ జోన్‌లో ఉంటే నాకు వివరాలివ్వండి
- ఓల్డ్ సిటీ కాదు.. ఏ సిటీకైనా వచ్చి కూలగొడతారు
- పార్టీలతో సంబంధం లేకుండా కూల్చివేతలు: సీఎం రేవంత్ రెడ్డి

నా కుటుంబసభ్యుల నిర్మాణాలున్నా కూల్చేస్తా రాష్ట్రంలో రుణమాఫీ జరగలేదని ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.

2



# బత్తాయి రైతు ఆగమాగం

- దారుణంగా పడిపోయిన బత్తాయి సాగు
- గిట్టుబాటు ధర లేక రైతుల ఆందోళన
- రైతులను లూటీ చేస్తున్న దళారులు
- మార్కెట్లో సిండికేట్‌గా మారి ధరలు నియంత్రిస్తున్న వ్యాపారులు



**నల్గొండ, ఆగస్టు 28** బత్తాయి సాగులో దేశ వ్యాప్తంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. నాలుగు దశాబ్దాల కింద జిల్లాలో బత్తాయి సాగు మొదలైన రోజుల్లో దాదాపు 3 లక్షల ఎకరాల్లో తోటలు ఉంటే.. ఇపుడా విస్తీర్ణం 40వేల ఎకరాలకు తగ్గిపోయింది. నాసిరకం మొక్కలు, సరైన దిగుబడి రాకపోవడం, దిగుబడికి కనీస గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వ మద్దతు అంతంతమాత్రంగానే ఉండడం, స్థానికంగా మార్కెట్ సౌకర్యం లేకపోవడం, దళారులు చెప్పిందే వేదం కావడం, మార్కెట్ లో రైతులు నిలువు దోపిడీకి గురికావడం వంటి కారణాలతో జిల్లాలో బత్తా తోటల సాగు విస్తీర్ణం దారుణంగా పడిపోయింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక నాడు బత్తాయి తోటల సాగు ఉద్యమంలా కొనసాగింది. తోటల సాగు రోజు రోజుకు భారీగా పెరిగిపోతున్న పెట్టుబడులు.. వస్తున్న కాయల దిగుబడి, మార్కెట్ లో బత్తాయికి ఉన్న ధరకు పొంతనలేకుండా పోతోంది. ప్రతీ ఏటా బత్తాయి రైతుకు ధర గిట్టుబాటు కాకున్నా.. ఈ సారన్నా ధర బాగా వస్తుందేమోనన్న ఆశాభావంతో రైతులు ఎదురు చూడడం పరిపాటిగా మారింది. ఈ సీజన్లో టన్ను బత్తాయికి

మిగతా 2లో

## రేపటి నుంచి భారీ వర్షాలు!

- 30 నుంచి 2వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



2

బంగాళాఖాతంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.దీని ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 30 నుంచి 2వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురువచ్చని అంచనా వేసింది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## రాజముద్ర మార్పుపై గరం.. గరం...

అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులతో సమావేశమై అధికార చిహ్నంపై పలుమార్లు చర్చలు జరిపారు. 1969లో తొలి దశ ఉద్యమం జరగగా, ఆనాటి ఆనవాళ్లు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా అధికార చిహ్నం ఉండాలని తీర్మానించారు. ఈ మేరకు రాజముద్రలో మార్పులు, చేర్పులపై చిత్ర కారుడు రుద్ర రాజేశంతో చర్చించి, రాష్ట్ర అధికారిక చిహ్నానికి తుది రూపు తీసుకొచ్చారు. కాగా జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అధికారిక చిహ్నాన్ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేయగా.. లోగో మార్పుపై బీఆర్ఎస్ నేతల అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార చిహ్నం నుంచి ఛార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగించడంపై ఆందోళనలు కూడా నిర్వహించారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వరంగల్‌లో కొత్త లోగో కనిపించడంతో.. ప్రభుత్వం అధికార చిహ్నాన్ని మార్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ నేతల నుంచి నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో.. సైలెంట్‌గా ప్రభుత్వం మార్పులు చేసి, రిలీజ్ చేసిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ముద్రలో జాతీయ చిహ్నం నాలుగు సింహాల స్తూపం రాజముద్ర పైభాగంలో ఉండగా.. కింది భాగంలో అమర వీరుల స్తూపం ఉంది. అమర వీరుల స్తూపానికి ఇరువైపులా వరి గొలుసు ఉండగా.. లోగో చుట్టూ సర్కిల్ లో తెలంగాణ ప్రభుత్వం అని తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూలో రాసి ఉంది. ఇప్పటికే ఈ ఫ్లెక్సీ సోషల్ మీడియాలో వైరల్ కాగా.. ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది.

## ఆధారాలు పరిశీలించాకే చర్యలు

హైదరాబాద్, ఆగస్టు 28 : హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా చేపడుతున్న చర్యలన్నీ చట్ట నిబంధనలకు అనుగుణంగా ఉండాలని హైకోర్టు తేల్చిచెప్పింది. మర్రి, మారుతి ఎడ్యుకేషన్ సొసైటీ విద్యాసంస్థల నిర్మాణాలను కూల్చివేసేందుకు 7 రోజుల గడువుతో తాహసీల్దార్ ఇచ్చిన నోటీసులను రద్దుచేసి, వాటిని షోకాజ్ నోటీసులుగా సవరించింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై నోటిఫికేషన్లు జారీచేసి, ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని, వారు చూపించే ఆధారాలను పరిశీలించాకే ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మర్రి, మారుతి ఎడ్యుకేషన్ సొసైటీల పిటిషన్లు పరిష్కారమైనట్టు ప్రకటిస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం దుండిగల్ (ప్రస్తుతం మేడ్చల్ మలాజిగిరి జిల్లా గండిమైసమ్మ మండలం)లోని 480-483 సర్వే నంబర్లలో మారుతి ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన 10 ఎకరాలు, మర్రి ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన 17.20 ఎకరాల్లో ఆక్రమణలున్నాయంటూ ఈ నెల 22న గండిమైసమ్మ ఎమ్మార్వో ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ ఆ రెండు విద్యా సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం విచారణ జరిపారు. చిన్నదామెర చెరువులో 8.25 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయంటూ తాసిల్దార్ ఇచ్చిన నోటీసును రద్దు చేయాలని పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎస్ నిరంజన్‌రెడ్డి కోరారు. ఈ వాదనల అనంతరం జస్టిస్ కే లక్ష్మణ్ స్పందిస్తూ.. హైకోర్టుతోపాటు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా తాసిల్దార్ 7 రోజుల గడువుతో కూల్చివేత నోటీసులు ఇవ్వడం, ఇప్పుడు కూల్చివేతలకు హైడ్రా రంగంలోకి దిగడంతో ఆ విద్యాసంస్థలు ఆందోళన చెందుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో తాసిల్దార్ ఇచ్చిన నోటీసులను రద్దు చేసి, వాటిని షోకాజ్ నోటీసులుగా మారుస్తున్నామని తెలిపారు.

## రేపటి నుంచి భారీ వర్షాలు!

**30 నుంచి 2వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

హైదరాబాద్, ఆగస్టు 28 బంగాళాఖాతంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 30 నుంచి 2వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురువచ్చని అంచనా వేసింది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్ధిపేట జిల్లాల్లో వర్షా లు పడొచ్చని పేర్కొన్నది. ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది.

## బత్తాయి రైతు ఆగమాగం

తోటల వద్ద రూ.11 వేల నుంచి రూ.18 వేలు మాత్రమే దళారులు చెల్లిస్తున్నారని బత్తాయి రైతులు వాపోతున్నారు. బత్తాయి దిగుబడుల్లో ముందుగా ఏప్రిల్ ? జూన్ వరకు కత్తెర ( ఈ సీజన్ లో కేవలం 5శాత దిగుబడి మాత్రమే వస్తుంది ), జూలై ? నవంబరు నెలల మధ్య మెయిన్ సీజన్ ( 95 శాతం ఈ సీజన్ లోనే వస్తుంది ) లుగా పేర్కొంటున్న రైతులు ఈ ఏడాది కత్తెర పంటకు కూడా గిట్టుబాటు ధర రాలేదంటున్నారు. ఈ ఏడాది మే నెలలో మాత్రం మంచి సరుకుకు టన్నుకు రూ.40వేల ధర పలికిందని, అదీ నాలుగైదు రోజులు మాత్రమేనని పేర్కొంటున్నారు. బత్తాయి రైతుల మార్కెట్ కష్టాలు తీర్చేందుకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మార్కెట్ మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోగా, హైదరాబాద్ బాటసింగారం మార్కెట్ లో దళారులు, వ్యాపారులు ఆడిందే ఆటగా రైతులను దోచుకుంటున్నారని, ఈ సీజన్లో గడిచిన నెల రోజులుగా బాటసింగారం పండ్ల మార్కెట్లో టన్ను ధర రూ.18 వేలకు మించడం లేదని , ధరలు కనీసం గిట్టుబాటు కావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. బత్తాయి తోటల సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోవడానికి, నాణ్యమైన సరుకు దిగుబడి వచ్చినా కనీసం గిట్టుబాటు ధర రాకపోవడానికి అనేక కారణాలున్నాయని చెబుతున్నారు. మరీ ముఖ్యంగా కరోనా తర్వాత బత్తాయి ధర పడిపోయినట్లు గుర్తించారు. ఢిల్లీ మార్కెట్ మీద ఆధారపడిన బత్తాయి రేటును స్థానిక దళారులు సైతం బాగా తగ్గించేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా బత్తాయి వ్యాపారం చేస్తోంది కర్నూలు జిల్లా నుంచి వస్తున్న దళారులే కావడం గమనార్హం. ఒక వేళ రైతులు సాహసించి తోటల దగ్గర తమ సరుకును అమ్ముకోకుండా మంచి రేటు వస్తుందన్న ఆశతో నేరుగా మార్కెట్ కు తీసుకు పోతే రకరకాల పేర్లతో రైతును లూటీ చేస్తున్నారని వాపోతున్నారు. ఇందులో ప్రధానమైనది చూట్ తీయడం. మార్కెట్ లో వ్యాపారులు సిండికేట్ గా మారి ధరలను నియంత్రిస్తున్నారు. ఈ సారి వర్షాలు ఎక్కువగా కురియడం, మహారాష్ట్ర దిగుబడులో ముందే మార్కెట్ కు చేరుకోవడం ఒక కారణంగా చెబుతున్నారు. జిల్లాకుచెందిన బత్తాయి ఎక్కువగా బాట సింగారం మార్కెట్ లోనే విక్రయిస్తుండగా, తోటల దగ్గర బత్తాయిని కొనుగోలు చేసిన వ్యాపారులు ఢిల్లీ ఆజాద్ పుర మార్కెట్ కు తరలిస్తారు. అయితే, ఈ సారి ఢిల్లీలో కురిసిన వర్షాలు, వరదల కారణంగా మార్కెట్ లో సరుకుకు డిమాండ్ లేకుండా పోవడం కూడా ధరలు తగ్గడానికి కారణాలు చెబుతున్నారు.

## టీ కాంగ్రెస్‌లో బీసీ నినాదం...

31 స్థానాలు రిజర్వ్‌డ్ కేటగిరీ. మిగిలిన 88 నియోజకవర్గాలు జనరల్. పైగా అత్యంత బలమైన ఓట్ బ్యాంక్.. బీసీలదే. ముదిరాజ్‌లు 26 లక్షలు, మున్నూరు కాపులు 15 లక్షలు, గౌడ్లు 10 లక్షలు, యాదవులు 13 లక్షలు, పద్మశాలీలు 12 లక్షలు.. ఇలా ప్రతి కమ్యూనిటీలో లక్షల సంఖ్యలో ఉన్నారు. ఆమాటకొస్తే.. తెలంగాణ జనాభాలో సగానికి పైగా ఉన్నది బీసీలే. కనీసంలో కనీసం 81 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల గెలుపోటములను బీసీ ఓటర్లే నిర్ణయిస్తారు. అయినా సరే.. ఏ పార్టీ కూడా ఇరవై, పాతికకు మించి సీట్లు ఇవ్వడం లేదు. ప్రతిసారి ఎన్నికలప్పుడే బీసీ నినాదం పుట్టుకొస్తుంది. ఈసారి మాత్రం ఎన్నికలన్నీ అయ్యాక బీసీ నాదం వినిపిస్తోంది. బీసీ నినాదం కంటే.. రెడ్డి సామాజిక వర్గానికే ఎక్కువ ప్రాధాన్యత దక్కుతోందని విమర్శిస్తున్నాయి బీసీ సంఘాలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా రెడ్లకే ఎక్కువ సీట్లు ఇచ్చాయి. తెలంగాణలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు.. బీఆర్ఎస్ 22 సీట్లు ఇస్తే, కాంగ్రెస్ 23 సీట్లు ఇచ్చింది. మొత్తం జనాభాలో 6.5 శాతమే ఉన్న రెడ్డి సామాజికవర్గానికి మాత్రం.. బీఆర్ఎస్ 42 సీట్లు, కాంగ్రెస్ 44 సీట్లు ఇచ్చాయి. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా రెడ్డి సామాజికవర్గం వారికే కీలక మంత్రి పదవులు దక్కాయన్న విమర్శలు ఉన్నాయి. సో.. తెలంగాణలో సీట్ల కేటాయింపు నుంచి పదవుల పంపకం వరకు అన్నింటా బీసీలను పక్కనపెట్టి.. రెడ్డి కమ్యూనిటీకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని బహిరంగంగానే రోడ్లపైకి వస్తున్నారు కాంగ్రెస్ నేతలు. బీసీలకు గనక 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే భూకంపం సృష్టిస్తామని డైరెక్టుగానే మాట్లాడుతున్నారు.

# మిలియన్ మార్చ్ తరహాలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ మహోత్సవం...

హైదరాబాద్ పరిపాలనకు గుండెకాయ వంటి సచివాలయ ప్రాంగణంలో డిసెంబరు 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది మంది తెలంగాణ బిడ్డల సమక్షంలో ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలనుకున్నామని, వేద పండితులను సంప్రదిస్తే ఈ రోజు మినహా దసరా వరకు మంచి రోజులు లేవని చెప్పారన్నారు. ముందుగా నిర్ణయించిన మేరకు ఉప ముఖ్యమంత్రి కేరళ పర్యటనకు వెళ్లడం, మంత్రుల ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో హడావుడిగా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందన్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది లేదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో ఇచ్చిన మాట మేరకు సోనియా గాంధీ 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014లో తెలంగాణ ఏర్పాటు కావడం సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమన్నారు. 2014 నుంచి 2024 వరకు పదేళ్లు తెలంగాణను పాలించిన వారు ఎన్నెన్నో నిర్మించామని, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచామని గొప్పలు చెప్పుకున్నారని, కానీ తెలంగాణ తల్లిని తెరమరుగు చేసే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. తామే తెలంగాణకు సర్వస్వమని భావించారని, తానే తెలంగాణ... తెలంగాణే తాను అనే విధంగా విధంగా గత పాలకులు వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అలాంటి విధానాలకు విరుద్ధమన్నారు. ప్రగతి భవన్ పేరిట గడీ నిర్మించుకొని, భారీ కంచెలు ఏర్పాటు చేసుకొని వందలాది మంది పోలీసు పహారా పెట్టుకొని తెలంగాణ ప్రజలను అందులోకి రాకుండా నిషేధించారని, తాము అధికారంలో వచ్చాక ప్రగతి భవన్ పేరును ప్రజా భవన్‌గా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గడీగా మారిన ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి దేశానికి ఆదర్శంగా నిలిచామని, ఇప్పుడు ఎవరైనా ప్రజా భవన్‌లో స్వేచ్ఛగా వెళ్లవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

## తెలంగాణకు అక్కరకు రానివాళ్ల బొమ్మలను తొలగిస్తాం..

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది అని విమర్శించారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్‌గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు. నీ ఆలోచనల్లో కుసంస్కారం.. నీ మాటలు అష్ట వికారం అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ఏంటని అడిగితే కారుకూతలు కూస్తావా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అని విరుచుకుపడ్డారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అక్కరకు రాని వాళ్ల బొమ్మలను తొలగిస్తాం అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మళ్లీ చెబుతున్నాం.. రాసి పెట్టుకో అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## నా కుటుంబసభ్యుల నిర్మాణాలున్నా కూల్చేస్తా

హైదరాబాద్, ఆగస్టు 28 రాష్ట్రంలో రుణమాఫీ జరగలేదని ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాము 27 రోజుల్లో రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. టెక్నికల్ అంశాలతో రుణమాఫీ జరగనివారు కలెక్టర్‌కు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీ కానీ వారి వివరాలను మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కూడా ఇవ్వొచ్చని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.13,329 కోట్లు రుణమాఫీ చేసిందని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న పనులకు, పార్టీలో చేరికలకు సంబంధం లేదని స్పష్టంచేశారు. తమకు పూర్తి మెజార్టీ ఉన్నదని, ఎవరినో భయపెట్టి చేర్చుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ విధానాలు నచ్చి వస్తే చేర్చుకుంటామని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనం కోసమే హైడ్రాను ఏర్పాటు చేశామని రేవంత్ అన్నారు. చెరువుల్లో నిర్మాణాలు ఉంటే ఎంతటి వారైనా వదిలేది లేదని స్పష్టంచేశారు. పార్టీలతో సంబం ధం లేకుండా హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని తేల్చిచెప్పారు. ఓల్డ్ సిటీ కాదు.. ఏ సిటీ అయిన వెనకి తగ్గేదే లేదని తెలిపారు. యుద్ధ ప్రాతిపాదికన కూల్చివేతలు పూర్తిచేస్తామని, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో తన కుటుంబసభ్యుల భవనాలు ఉంటే వివరాలు ఇవ్వాలని, దగ్గరుండి వాటిని కూల్చివేయిస్తానని చెప్పారు. రాజకీయ నాయకులు, సినీహీరోలు ప్రజలకు రోల్‌మాడల్‌గా ఉండాలని సూచించారు. చెరువుల కబ్జాపై నిజనిర్ధారణ కమిటీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ఈ కమిటీకి హరీశ్‌రావు నేతృత్వం వహించినా స్వాగతిస్తామని అన్నారు. చెరువు శిఖం భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని, వ్యవసాయం చేసుకుంటే ఇబ్బంది లేదని తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### వినాయకచవితి మండపాలకు

# పోలీసుల అనుమతి తప్పనిసరి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లాలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించడం మరియు పండాలు మండపాలు ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని శ్రీనివాస రావు ఎస్పీ, ఆసిఫాబాద్ ఆదేశించారుప్రజలు గణేష్ నవరాత్రిని భక్తి మరియు శాంతితో జరుపుకోవాలని ఎటువంటి అల్లర్లు లేదా గొడవలు జరుగకుండా చూడాలని సూచించారు

సాంస్కృతిక కార్యక్రమాల ముసుగులో అసభ్యకరమైన లేదా అనైతిక ప్రదర్శనలు ఆడవారి డాన్సులు లేదా రికార్డు డాన్సులు నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు

గణేష్ ఉత్సవ సమితులు నవరాత్రి సందర్భంగా జరిగే అన్ని కార్యకలాపాలకు పూర్తి బాధ్యత వహించాలి

గణేష్ ఉత్సవ సమితులు అనుసరించవలసిన మార్గదర్శకాలు మరియు జాగ్రత్తలు:

1. గణేష్ నవరాత్రి వేడుకలను నిర్వహించాలనుకునే వారు తొలుత ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలి ఆ కమిటీ అన్ని కార్యకలాపాలకు పూర్తి బాధ్యత వహించాలి
2. విగ్రహాలు ప్రజాస్థలాల్లో ప్రతిష్టించాలనుకునే వారు స్థానిక పంచాయతీ నుండి అనుమతి పొందాలి
3. గణేష్ విగ్రహాలు వ్యక్తిగత స్థలంలో పెట్టాలనుకునే వారు ఆ స్థలం యజమాని నుండి అనుమతి పొందాలి
4. విగ్రహాల ఎత్తు 5 అడుగులు మించరాదు
5. విగ్రహాల ఏర్పాటు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదు లేదా ట్రాఫిక్‌ను అంతరాయం కలిగించకూడదు
6. మైక్రోఫోన్‌లు మరియు ధ్వనివ్యవస్థలను వినియోగించడానికి సంబంధిత డి ఎస్ పి ద్వారా పోలీస్ స్టేషన్ నుండి ముందస్తుగా అనుమతి పొందాలి ధ్వని ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలి
7. రాత్రి 10:00 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు
8. పండాల్లో హుండీలు లేదా విలువైన వస్తువులు ఉన్నట్లయితే, ఆ కమిటీ పూర్తి బాధ్యత వహించాలి సీసీటీవీ కెమెరాలు ఆ ప్రదేశంలో ఏర్పాటు చేయాలి
9. విద్యుత్ కనెక్షన్ల కోసం విద్యుత్ శాఖ నుండి అనుమతి పొందాలి అన్ని లైటింగ్ మరియు ఎలక్ట్రికల్ ఏర్పాట్లు షార్ట్ సర్క్యూట్‌లను నివారించేలా జాగ్రత్తగా ఏర్పాటు చేయాలి
10. ఇతర మతాల ప్రజలకు లేదా వారి పూజాస్థలాలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదు
11. ఏవైనా గొడవలు జరుగకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేయాలి
12. ఎవరైనా బలవంతంగా విరాళాలు సేకరిస్తే, సెక్షన్ 308(2) మరియు 308(5) బి ఎం ఎస్ కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారు
13. పండాల్‌ను సందర్శించే భక్తుల నిరవధిక ప్రవాహం కోసం క్యూలైన్లు మరియు బ్యారికేడ్లు ముందుగా ఏర్పాటు చేయాలి
14. ఏదైనా అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
15. ఊరేగింపు మరియు నిమజ్జనం కార్యక్రమాల సమయంలో మద్యం సేవించడం మరియు ప్రజా శాంతి భగ్నం చేసే విధంగా ఎటువంటి చర్యలు చేపట్టకూడదు. అలా పట్టు బడిన వారికి కఠిన చర్యలు తీసుకుంటారు
16. ఊరేగింపు తేదీని ముందుగానే పోలీసులకు తెలియజేయాలి ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు మరియు డ్రైవర్ల యొక్క వివరాలు, వారి ఆధార్ కార్డు ప్రతులతో కలిసి పోలీసులకు సమర్పించాలి
17. గ్రామాలలో వివిధ మార్గాల్లో పండాల ఏర్పాటు గురించి పోలీసులకు సమాచారం అందించడం తప్పనిసరి మరియు పై నిబంధనలను పాటించాలి ఈ విషయాన్ని పబ్లిక్ నోటరీ ద్వారా ధృవీకరించిన ప్రకటనను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమర్పించాలి

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండాలను ఏర్పాటు చేసుకునే వారు పోలీసు శాఖ ద్వారా అనుమతి పొందాలని పేర్కొన్నారు సీసీటీవీ కెమెరాలు పండాల చుట్టూ ఏర్పాటు చేసి ఏవైనా అనుకోని ఘటనలు జరగకుండా చూడాలి కమిటీ సభ్యులు పండాల్లో రాత్రిపూట ఉండి భద్రతను చూసుకోవాలి

## న్యాయం గెలిచింది.

### బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



**అక్షర విజేత గజ్వేల్ :** బిఆర్ఎస్ బిజెపి ఒకటైందని ఎమ్మెల్సీ కవితకు బెయిల్ అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంపై బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఊరట లభించింది, న్యాయం గెలిచింది అని సుప్రీం కోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో కవిత బెయిల్ అంశంపై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన పోస్ట్‌పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బండి వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర మంత్రి హెూదాలో ఉండి ఇంత చవకబారుగా మాట్లాడతారా అంటూ దుయ్యబట్టారు. దురుద్దేశంతో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణగా పరిగణించి ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టుకు విజ్ఞప్తి చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి కూడా బెయిల్ వచ్చింది వాళ్లు కూడా బీజేపీతో కుమ్మక్కైయ్యారా అంటూ ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ పనికిమాలిన ప్రచారమంటూ చేస్తుందని మండిపడ్డాడు. ఓటుకు నోటు కుంభకోణంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 2015 నుంచి బెయిల్‌పై ఉన్నారన్న సంగతి కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక బిసిలను అడ్డం పెట్టుకుని కేసులు వేయించారు. గత పాలనలో జిల్లా కరువు, వలసల కష్టాలతో అల్లాడిపోయింది. రాష్ట్రం వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం పచ్చని పంటలతో కలకలాడుతోంది. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకే మళ్లీ అధికారం అప్పగిస్తారు. మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం" అని పేర్కొన్నారు.

# జాతీయ అంతరిక్ష దినోత్సవం

### ఇస్రో సైంటిస్టులకు అవార్డు ప్రధానం

**అక్షర విజేత మహేశ్వరం** భారతీయ అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ ఇస్రో ఐ ఎస్ ఆర్ ఓ ఏర్పాటులో కీలకపాత్ర వహించారని ఐఏఎస్ (ర్) మాజీ వైస్ ఛాన్సర్ ఆర్.జి యూకేటీ బసర్ డాక్టర్ ఎ.అశోక్,అన్నారు .ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలోని ఇస్రో శాసనవేత్తలు పాల్గొన్న కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు .

ఈ సందర్భంగా కేరళలోని త్రివేంద్రంలోని ఐ.ఎస్.ఆర్.ఓ శాస్త్రవేత్తలు డాక్టర్ బి ప్రదీప్ కుమార్, డాక్టర్ పి శ్రీలత, తో పాటు ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ప్రొఫెసర్ సి చంద్రశేఖర్, ప్రొఫెసర్ పి. నవీన్ కుమార్ లకు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ మెమోరియల్ అవార్డు 20 24 ను తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు ప్రముఖ తెలంగాణ హైకోర్టు న్యాయవాది గద్దగూటి ఎట్టయ్య,శాలువా, పూలమాల మరియు జ్ఞాపికతో సైంటిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి రామకృష్ణ, కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## బాధితులకు సత్వర న్యాయం చేయాలి: జిల్లా ఎస్పీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఇటీవల కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గట్ల సుధాకర్ బుధవారం కొమురంభీం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావును జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని తెలియజేశారు

## యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్ రెడ్డి

### శశిధర్ రెడ్డి దంపతులను ఆశీర్వదించిన వేదపండితులు



**అక్షరవిజేత, పాపన్నపేట** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారిని బుధవారం ఉదయం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి దంపతులు దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి ఆయన సతీమణి సునీతా రెడ్డిలకు లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులను, ఆశీర్వాదాలను వేద పండితులు అందజేశారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**అక్షర విజేత: చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామనికి చెందిన చెల్పూరి నారాయణ వయస్సు (65) అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం సంఘం అధ్యక్షులు చెల్పూరి విష్ణమాచారి ఆధ్వర్యం లో సంఘా సభ్యులు 6000 ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమం లో శ్రీరాముల సత్తయ్య, విశ్వపతి లింగమూర్తి, మంతెన కుమారస్వామి, నర్సంగోజు రాజమౌళి,మంతెన మధు, మంతెన శ్రీనివాస్, చెల్పూరీ రవీంద్రాచారి,శ్రీరాముల రాజమౌళి,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సిట్టింగ్ నిర్వహిస్తున్న దాబా ఓనర్ పై కేసు**

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో పెట్రోలింగ్ లో లో భాగంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని దాని ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై అనూష తెలిపారు ఈ ట్రాక్టర్ మోతాయ్ గ్రామం నుండి చొప్పదండి మీదుగా వేరే గ్రామానికి ఇసుకను తరలిస్తుండగా పెట్రోలింగ్ లో ఉన్న పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు అలాగే స్థానికంగా ఉండే దాబాల్లో ఒక దాబాలో మద్యం తాగుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాబా వరకు వెళ్లగానే అక్కడ కొందరు యువకులు దాబా నిర్వాహకుడు సహాయంతో మద్యం సేవిస్తూ కనిపించి పోలీసులను చూడ గానే అక్కడి నుండి పారిపోయారు ఈ సంఘటనలో డాబా నిర్వాహకునిపై కేసు నమోదు చేసినట్లు చొప్పదండి ఎస్సై జి అనూష తెలిపారు



## భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం: కేఎల్ఆర్

**కందుకూరు మండల రైతులతో కిచ్చెన్న సమావేశం**



**అక్షర విజేత మహేశ్వరం** ఆగర్ మియాగూడ రైతులతో సమావేశం నిర్వహించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఫోర్త్ సిటీ నిర్మాణం కోసం వేసే రోడ్లు, మెట్రో కారిడార్ లో భూములు కోల్పోతున్న అన్నదాతలకు న్యాయం చేస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం సహా కందుకూరు మండలం శరవేగంగా అభివృద్ధి చెందేలా సీఎం రేవంత్ రెడ్డి గారు త్రిబుల్ ఆర్ సహా నాల్గో నగరం నిర్మిస్తున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోనును పట్టించిన ఆధునిక టెక్నాలజీ

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి కి చెందిన శంకర్ అనే



వ్యక్తి పోగొట్టుకున్న ఫోన్ దొరికిందివివరాల్లోకి వెళితే శంకర్ అనే వ్యక్తి పది రోజుల క్రితం తన 22 వేల రూపాయలు విలువగల శాంసంగ్ ఫోను పోగొట్టుకోవడం జరిగింది వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో కంప్లైంట్ ఇవ్వడం వలన ఫోన్ పోగొట్టుకున్న ఫోన్ ను టెక్నాలజీ ద్వారా పట్టుకొని బాధితుడు శంకర్ కు చొప్పదండి ఎస్ఐ అనూష అప్పగించారు ఫోను దొరకడంతో బాధితుడు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు

## విద్యుత్ అమరవీరులకు సీఐటీయూ నాయకులు నివాళులు



**అక్షర విజేత మహేశ్వరం** విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయమని, బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని... మహేశ్వరం మండల కేంద్రంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్ అధ్యక్షన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, హాజరై మాట్లాడుతూ.2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరులైన కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల 22వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో బీసీ కమిటీ హాల్ లో ఘనంగా నివాళులర్పించారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్న తరుణంలో ప్రభుత్వం పోలీసులతో భాష్ప వాయువును ప్రయోగించి, గుర్రాలతో తొక్కించి కాల్పులు జరపడంతో ముగ్గురు నేలకొరిగారని గుర్తు చేశారు. పెంచినవిద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకుని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి అనేక నిర్బంధాలను పెట్టినప్పటికీ ఆనాడు అనేక పోరాటాలు చేసిన చరిత్ర వామపక్ష పార్టీలకు ఉన్నదన్నారు. నేడు అదే రీతిలో కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణలపై అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడి రైతులకు మేలు జరిగే విధంగా చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రూపుమాపి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం కార్మిక వర్గానికి అన్యాయం చేయడమే అన్నారు. పని గంటలు పెంచడం, పారిశ్రామిక రంగాల్లో యూనియన్ లేకుండా చేయడం, యాజమాన్యానికి ఉపయోగపడే కోడులు, దీనివల్ల పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్నటువంటి వేలాది కార్మికులు నష్టపోవడమే కాక శ్రమదోపిగురవుతారన్నారు. కార్మిక వర్గానికి నష్టం కలిగించే ఈ నాలుగు కోడులు రద్దయ్యేంతవరకు... శ్రమశక్తిని నమ్ముకునే జీవనం సాగించే కార్మికులందరూ తప్పకుండా పోరాటాలు, ఉద్యమాలు చేయాలన్నారు. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులందర్నీ ఏకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తన హక్కుల కోసం నిరంతరం కార్మికులను చైతన్యం చేయాల్సిన బాధ్యత మనదే అన్నారు. వలస కార్మికులు ఈ రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ ఎన్నో రకాలుగా నష్టపోవడమే కాక... వారికి ఎలాంటి ప్రయోజనం కల్పించడం లేదన్నారు. దేశంలో మహిళలపైన నిమిషానికి 30 హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం దుర్మార్గమన్నారు. దాడులను, దౌచర్యాలను అరికట్టాల్సిన ప్రభుత్వాలు చూసి చూడనట్టు వ్యవహరించడం సమాజానికి చాలా ప్రమాదకరం. పశ్చిమ బెంగాల్లో జరిగినటువంటి ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్యపై నిరసన తెలుపుతున్న నిరసనకారులపైన అక్కడి ప్రభుత్వం లాఠీచార్జి చేయడం చాలా అన్యాయమన్నారు. హత్య కావించబడిన డాక్టర్కు న్యాయం జరిగేలా చూడాలని.. అదేరకంగా నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి కవిత, జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి వై స్వప్న, జిల్లా కమిటీ నాయకులు ఏ.శేఖర్, పెంటయ్య, ఇ. నరసింహ, సిహెచ్ బుగ్గరాములు, ప్రవీణ్, వీరయ్య, వి. శేఖర్, టి. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజుకు ఘన సన్మానం



**అక్షర విజేత మహేశ్వరం** సమాజ సేవకు మారుపేరు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అని ప్రముఖ సంఘ సేవకులు ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ 320 ఏ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి, అన్నారు .తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ గదగుటి ఎటయ్య, ఆధ్వర్యంలో మహేశ్వరంలోని సంస్థ కార్యాలయంలో ఇటీవల అమెరికా యూనివర్సిటీ నార్త్ టెక్సస్ విశ్వవిద్యాలయంలో గత 40 సంవత్సరాలుగా సమాజ సేవకు గుర్తించి భారతదేశం నుండి హైదరాబాద్ చెందిన తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గత 40 సంవత్సరాలుగా కందుకూరు మండలంలో డాక్టర్ రాజ్ నారాయణ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కందుకూరులో 28 సంవత్సరాలు ఎన్నో ఆరోగ్య సంబందించిన కార్యక్రమాలు నిర్వహించి ఎన్నో సన్మానాలు అవార్డులు ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రులు, న్యాయమూర్తులు, కలెక్టర్ల ఆధ్వర్యంలో అవార్డులు పొందారని గుర్తు చేశారు. ప్రముఖ సంఘ సేవకులు మరియు తెలంగాణ ముదిరాజ్, మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చంద్రయ్య ముదిరాజ్, మాట్లాడుతూ నేటి విద్యార్థులు యువకులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్, ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధి కొరకు పాటుపడాలని అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రంగారెడ్డి అధ్యక్షులు మరియు ప్రముఖ హైకోర్టు న్యాయవాది గద్దగూటి ఏట్టయ్య మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి ,యువజన ,విద్యార్థి సంక్షేమాభి వృద్ధి కొరకు తమ సంస్థలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతరని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య, శ్రీధర్ రాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టిసిసి, కోఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్, తాళ్ల నరేంద్ర, కర్రోళ్ల కార్తీక్, రాజేష్, రవి, శేఖర్, రాఘవేందర్, నరేందర్, మహేశ్వరం యువకులు తదితరులు పాల్గొని డాక్టర్ రాజ నారాయణ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

## ప్రతి హిందువుకు వి హెచ్ పి వెన్నెముక వెలుగు సాయి రామ్

**కందుకూరు మండల కేంద్రం లో వైభవంగా వి హెచ్ పి షష్టిపూర్తి వేడుకలు**

**అక్షర విజేత మహేశ్వరం** ప్రతి హిందువుకు విశ్వహిందూ పరిషత్ వెన్నుముక లాంటిదని విశ్వహిందూ పరిషత్ విభాగ్ సంఘటన మంత్రి వెలుగు సాయి రామ్, అన్నారు. వి హెచ్ పి స్థాపించి 60 సంవత్సరాలు, పూర్తయ్యాయని.. ఈ సందర్భంగా షష్టిపూర్తి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం సాయంత్రం కందుకూరు మండల కేంద్రంలోని శ్రీ సీతా రామ శాస్తి ఫంక్షన్ హాల్ లో షష్టిపూర్తి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సాయి రామ్, మాట్లాడారు. 1964 సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ముంబాయి సమీపంలోని సాందీపని ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ ను స్థాపించారని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ సెకండ్ చీఫ్, గురూజీ స్థాపించిన తమ సంఘం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని, చరిత్రలో నిలిచిపోయే అయోధ్య వంటి భారీ ఉద్యమాలు చేపట్టి, విజయం సాధించిందని ఆనందం వ్యక్తం చేశారు. 1964 నుంచి 2024 వరకు ఆరు దశాబ్దాల కాలంలో తమ సంస్థ హిందూ సమాజ హితం కోసం పనిచేస్తూ వస్తోందని వివరించారు. ప్రతి ప్రఖండ స్థాయిలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నిండుతోందని అయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా" మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ..విశ్వహిందూ పరిషత్ రాజకీయాలు కులాలు వర్గాలకు అతీతంగా ప్రతి హిందువు విశ్వహిందూ పరిషత్ ను ఆదరించాలని కోరారు. హిందువులంతా సంఘటితం కాకపోతే పెను ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్.. బంగ్లాదేశ్ కాకముందే ప్రతి హిందువు జాగృతం కావాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రఖండ అధ్యక్షులు ఎగ్గిడి అనిల్ కుమార్, మండల కార్యదర్శి మధురమోని సురేష్ , విభాగ్ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు కౌకుంట్ల శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి మండల రాజు , జిల్లా కోశాధికారి కెర్రె నరసింహా , భజరంగ్ దళ్ జిల్లా సహా కన్వీనర్ మండల ఈశ్వర్, జిల్లా ధర్మ ప్రచార ప్రముఖ్ రామ్ రెడ్డి,, మరియు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# హైడ్రా చట్టాన్ని అన్ని ప్రాంతాలలో అమలు చేయాలి

## గీకురు రవీందర్



**అక్షర విజేత:చిగురుమామిడి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా చట్టం సాహసోపేతమైన చర్య అని చిగురుమామిడి తాజా మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు చిగురుమామిడి మండల కేంద్రములో పత్రికా సమావేశములో ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలను ప్రభుత్వ భూములను దురాక్రమణ చేసిన భూ కబ్జాదారుల అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపడం పట్ల అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు.ప్రకృతిని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం పట్ల పర్యావరణ పరిరక్షకులు హర్షం వ్యక్తం చేశారు. హైద్రాబాద్ నగరం ఏ చిన్న వర్షానికైనా రోడ్లన్నీ జల మయమై చెరువులను తలపిస్తున్నాయన్నారు. చెరువులు అన్యాక్రాంతం కాకుంటే హైద్రాబాద్ కు ఈ దుస్థితి పట్టేది కాదన్నారు.ఇది కేవలం గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే కాకుండా రాష్టంలోని జిల్లా కేంద్రాలకు, పట్టణ ప్రాంతాలకు కూడా హైడ్రా చర్యలను విస్తరింప జేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొట్లాది విలువ చేసే భూములను అప్పనంగా కాజేసిన భూములను పరిరక్షించి, రాష్ట్ర సంపదను కాపాడడాన్ని రాజకీయ పార్టీల నాయకులందరు ఆహ్వానించాలన్నారు. గతములో రాష్ట్రం ఏర్పడితే అక్రమ కట్టడాలన్నింటిని వెయ్యి నాగళ్ళతో దున్నుతామని ప్రగల్బాలు పలికిన నాయకులే గత 10 ఏళ్లలో భూములను కాజేశారన్నారు. రేవంత్ రెడ్డి చేపడుతున్న హైడ్రా చట్టానికి ప్రతి పక్షాల నాయకులు మద్దతు ప్రకటించాలని, ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలనీ కోరారు

# ఆటో డ్రైవర్ ను ఆదుకున్న జై స్వరాజ్ పార్టీ

## కంటెస్టెడ్ ఎమ్మెల్యే బత్తుల వెంకటేష్ గౌడ్

**అక్షర విజేత మహేశ్వరం**అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన ఒక ఆటో డ్రైవర్ కుటుంబానికి జై స్వరాజ్ పార్టీ ఎల్ బీ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బత్తుల వెంకటేష్ గౌడ్, తోటి ఆటో డ్రైవర్లు కలిసి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటారు. హైదరాబాద్ నగరంలో అటో నడిపిస్తూ కుటుంబాన్ని పోషించే మహూరి ప్రభు అనే ఆటో డ్రైవర్ పక్షవాతం వచ్చి అనారోగ్యం పాలయ్యారు. రోజు ఆటో నడిస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి. అతని దీన స్థితి చూసి జై స్వరాజ్ పార్టీ నాయకుడు బత్తుల వెంకటేష్ గౌడ్, అతని మిత్రులు దయానంద్, సామ జగన్, గిరి గోపాల్ తదితరులు కలిసి పది వేల రూపాయలను సేకరించి బుధవారం ఆయన కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్, మాట్లాడుతూ నగరంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నదని అన్నారు. ఊబర్, ఓలా తదితర కార్పొరేట్ బైక్ సర్వీసెస్ వల్ల ఉపాధి దెబ్బతిన్నదనే సమయంలో మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు ఉచిత బస్ పథకం మరింత నష్టం కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు కూడా కనీసం బతుకు బరోసా కల్పించే పథకాన్ని ప్రభుత్వం ప్రకటించాలని ఆయన అన్నారు. ఆటో డ్రైవర్ హక్కుల కోసం జై స్వరాజ్ పార్టీ ఇతర ఆటో కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమం చేపడతామని ఆయన పేర్కొన్నారు. అలాగే బాధిత ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వెంకటేష్ గౌడ్,డిమాండ్ చేశారు.



# ఐకెపి వి వో ఎ ల సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వము ఐకెపి వివోఎ లను శ్రమ దోపిడి చేస్తుంది


**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**ఐకెపి వివోఎల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని బుధవారం రాష్ట వ్యాపితంగా జరిగిన జిల్లా కలెక్టర్ ధర్నా కార్యక్రమంలో భాగంగా బుధవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ముందు జరిగిన దర్న కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంపూర్ణ మద్ధతూ తెలపడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గెడం టికనంద్, గొడిసెల కార్తీక్ ధర్నాని ఉద్దేశించి మాట్లాడారు,ఐకేపీ వివో ఏ లు చేస్తున్న పోరాటం న్యాయమైంది , కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది వివోఏలకు కనీస వేతనం కార్మిక చట్టం ప్రకారంగా 26వేల రూపాయలు చెల్లించాల్సిన అవసరం ఉంది ప్రభుత్వం వారికి 9వేల వేతనం ఇచ్చి శ్రమదోపిడి చేస్తున్నారు అని అన్నారు అదేవిధంగా వారికి సెర్ప్ ద్వారా జీతభత్యాలు ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి జీవిత బీమా 10 లక్షలు వరకి చెల్లించాలి ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు



# అక్రమాల ఉంటే వెనక్కి తగ్గం

**హైదరాబాద్, ఆగస్టు 28**హైదరాబాద్‌లో తన కుటుంబ సభ్యులవి అక్రమ కట్టడాలని నిరూపిస్తే తానే దగ్గరుండి కూల్చేయిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువుల్లో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చేస్తామని స్పష్టం చేశారు. హైడ్రా హైదరాబాద్ వరకే పరిమితమని.. ఎక్కడ అక్రమ భవనాలు నిర్మించినా కూల్చేస్తామని చెప్పారు. సీడబ్ల్యూసీ సభ్యుడు పల్లంరాజు నిర్మాణాన్నే హైడ్రా మొదట కూల్చేసిందని.. జన్వాడ ఫాంహౌస్ లీజుకు తీసుకున్నట్లు అఫిడవిట్‌లో కేటీఆర్ ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. 'కేటీఆర్ ఫాంహౌస్‌కు సర్పంచ్ అనుమతి ఇచ్చారంటున్నారు. వారికి అనుమతులు ఇచ్చే అధికారం ఉండదు. నిర్మాణాలకు అధికారులే అనుమతిస్తారు. పదేళ్లుగా మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కు ఈ విషయం తెలియదా.?. నా కుటుంబ సభ్యులు కబ్జా చేశారని కేటీఆర్ నిరూపిస్తే నేనే దగ్గరుండి కూల్చేయిస్తా.' అని సీఎం స్పష్టం చేశారు.హైడ్రా ఇప్పటివరకూ హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమని.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకే తొలి ప్రాధాన్యమని సీఎం రేవంత్ అన్నారు. 'హైడ్రా తన పని తాను చేసుకుపోతుంది. ఎవరినీ వదిలిపెట్టేది లేదు. ఓఆర్ఆర్ అవతల ఉన్న గ్రామ పంచాయతీలు హైడ్రా పరిధిలో ఉన్నాయి. ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న చాలా మంది సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు డ్రైనేజ్‌ను ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లోకి వదులుతున్నారు. ఆ నీళ్లు హైదరాబాద్ ప్రజలు తాగాలా.? అందుకే కూల్చివేతలు. హైడ్రాకు పోలీస్ స్టేషన్ స్టేటస్ ఇస్తాం. ఎవరినీ వదిలిపెట్టేది లేదు. 30 ఏళ్ల కింద కట్టిన అక్రమ నివాస కట్టడమైనా హైడ్రా చర్యలు తీసుకుంటుంది. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు సిద్ధమైతే ఆయన నేతృత్వంలోనే చెరువుల ఆక్రమణలపై నిజ నిర్ధారణ కమిటీ వేస్తాం' అని సీఎం పేర్కొన్నారు.ఒవైసీ కాలేజీల విషయంలో విద్యా సంవత్సరం నష్టపోతుందనే టైం ఇచ్చినట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఆ బిల్డింగ్ కూల్చాలా వద్దా అనేది ఆలోచిస్తున్నట్లు చెప్పారు. 'రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. 111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్‌జీటీ గైడ్ లైన్స్ పాటిస్తున్నాం. చెరువులు, కుంటల్లో కొన్ని భవనాలు కట్టుకోవడానికి ఎక్సంప్షన్ ఇచ్చింది. సెక్రటేరియట్, జీహెచ్ఎంసీ వంటి భవనాలపై సుప్రీంకోర్టు అనుమతి ఉంది.' అని పేర్కొన్నారు.రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి రైతుకు మాఫీ జరుగుతుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రుణమాఫీపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. రూ.2 లక్షలపై రుణం తీసుకున్న వారు పై మొత్తాన్ని కడితే రుణమాఫీ అయిపోతుంది. వాటికి నిధులు కూడా విడుదల చేశాం. హరీశ్ రావు, కేటీఆర్ ప్రతి రైతు వద్దకు వెళ్లొచ్చని.. రుణమాఫీ అవ్వని వారి వివరాలను సేకరించి కలెక్టర్‌కు ఇవ్వొచ్చని సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ పాత్రికేయ దంపతులు



**అక్షర విజేత చెన్నారావుపేట**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బడౌతాపురం క్రాస్ రోడ్ లోని ఎఫ్ ఎస్ సి ఎస్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు జరిగిన లోంక ప్రత్యూష- శ్రవణ్ కుమార్ ల వివాహానికి హాజరైన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల సీనియర్ పాత్రికేయులు మన్నెం ఉపేంద్ర వీరేందర్ రెడ్డి దంపతులు హాజరై నిండు మనసుతో దీవించారు.అయినవోలు గ్రామానికి చెందిన లోంక శ్రీనివాస్ విజయల ప్రధమ పుత్రిక ఇల్లందు గ్రామానికి చెందిన మచ్చ సమ్మయ్య అన్నపూర్ణల ఏకైక కుమారులతో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ మరియు జడ్పిటిసి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు బంధుగణం భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# భక్తుల సౌకర్యార్థం టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు దేవస్థాన ఆలయ పార్కింగ్ స్థలంలో టాయిలెట్ నిర్మాణానికి బుధవారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. అమెరికాలోని టెక్సాస్ లో నివాసం ఉంటున్న అనుజా రాయి భర్త సంజయ్ కొండగట్టు దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 10 సీట్ల కెపాసిటీ ఉన్న టాయిలెట్ నిర్మాణం 10 లక్షల రూ వ్యయంతో శ్రీ సుప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మాణం చేయుటకు దేవాదాయ శాఖ పంపి ఆమోదం పొందడంతో ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా దాతా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సత్యం శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో ఈవో రామకృష్ణారావు దాత అనూజా రాయి కుటుంబ సభ్యులు మధుసూదన్,విద్య, సుప్రజా సేవా సమితి సభ్యులు భాను ప్రకాష్, ఆలయ అర్చకబృందం,అధికారులు, పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయాలి

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**ఇటీవల కాగజ్నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గట్ల సుధాకర్ బుధవారం కొమురంభీం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావును జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్లో వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని తెలియజేశారు.



అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## రుణమాఫీ కాని దరఖాస్తుల స్వీకరణ



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం రామన్నపేట గ్రామపంచాయలో బుధవారం కుటుంబ రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్,రామన్నపేట,పిఎసిఎస్, నూకపల్లి సంబంధించిన రైతులకు కుటుంబ నిర్ధారణ కొరకు దరఖాస్తులు స్వీకరించి,ఆన్లైన్లో నమోదు చేశారు.జిల్లా వ్యవసాయ అధికారి బి వాణి దరఖాస్తు స్వీకరణ ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్,ఏఈఓ లు కారుణ్య కుమార్,శ్రీనివాస్,పిఎసిఎస్ నూకపెల్లి స్టాఫ్ అసిస్టెంట్ సతీష్ రావు మరియు రైతులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువత చిత్తు చిత్తు

**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండలంలో యువత మద్యానికి బానిసగా మారారు వైన్స్ షాపులు మూసివేయగానే రాత్రి వేళల్లో మద్యం సేవిస్తూ గల్లీలో హంగామ చేస్తున్నారు. అక్కడే కూర్చుని వచ్చి పోయే వాళ్లకు ఇబ్బందిగా మారారు. చుట్టుపక్కల ఊరులో నుంచి కూడా వచ్చి ఇక్కడతిష్ట వేస్తున్నారు. ఇది ఎక్కడో కాదు మన నందిపేట్ మండల ఆఫీస్ కు పోలీస్ స్టేషన్ కు ఆమడ దూరంలో జరుగుతుంది. కిరాణా షాపులో కూడా మందు విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. రాత్రి సమయంలో ఒంటిగంట తర్వాత కూడా మద్యం సేవిస్తూ హల్చల్ చేస్తున్నారు. పలుమార్లు కాలనీవాసులు హెచ్చరించిన పట్టించుకోవడం లేదు. తిరిగి మందు బాబులు వారి మీదకే దాడికి తిరగబడుతున్నారు. ఎలాగైనా ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేస్తున్న మహిళ



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన కానూరు లక్ష్మి (42) అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుందని మోర్తాడ్ ఎస్సై భూపల్లి విక్రమ్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కానూరు లక్ష్మి అప్పుల బాధ భరించలేక మనస్థాపం చెంది గత ఐదు రోజుల క్రితం ఉదయం పూట ఇంటి నుండి వెళ్లి ధర్మోరా గ్రామ శివారులో గల చిన్నవాగులో నీటిలో పడి ఆత్మహత్య చేసుకొందని ఎస్ఐ తెలిపారు. బుధవారం ఉదయం ధర్మోరా పెద్దవాగులో గల బ్రిడ్జి దగ్గర శవం బయటకు తేలిందని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## భద్రకాళిని దర్శించకున్న గవర్నర్

**వరంగల్** భద్రకాళి అమ్మవారి దేవాలయానికి చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భద్రకాళి అమ్మవారిని అయన దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గవర్నర్ కు ఆలయ విశిష్టత ఆలయ ప్రధాన అర్చకులు శేష వివరించారు.

# హైడ్రాను అడ్డుకుంటామని బీజేపీ రాద్ధాంతం చేస్తోంది

**కేఎల్ఆర్ అనే వ్యక్తి రాజ్యాంగేతర శక్తి కాదు – ప్రజా సేవకుడు**

**మీ అవినీతిని బయట పెట్టినందుకే బీఆర్ఎస్ నేతలకు ఉలుకుపాటు**

**అక్షర విజేత మహేశ్వరం**పిచ్చి కుక్కలు మొరినట్లు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ కందుకూరు మండలం ఫోర్త్ సిటీలో జరిగే అభివృద్ధిపై స్థానిక నాయకులు, భూనిర్వాసితులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో చెరువులు, కుంటలు, పార్కులు మాయం అయితే నోరు మెదపని బీజేపీ నాయకులు... హైడ్రా వచ్చాక నోరు విప్పుతున్నారని మండిపడ్డారు కేఎల్ఆర్.మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తుంటే బీజేపీ బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా మారిందని కేఎల్ఆర్ , ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మక్కు రాజకీయాలు



చేస్తున్న కారు కమలం పార్టీ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు కేఎల్ఆర్ .

# ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బీసీ నాయకులు

**అక్షర విజేత, మోర్తాడ్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కుల, జన గణన, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించి, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని, అమరణ నిరాహార దీక్ష చేస్తున్న భక్తుల సిద్దేశ్వర్లు, సంజీవ్ లకు సంఘీభావంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్ ఆమరణ నిరాహార దీక్షలో మూడవ రోజున సంఘీభావం ప్రకటించి మద్దతుగా దీక్షలో బైఠాయించి మద్దతు తెలిపారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వరులు, సంజీవ్ ల ఆరోగ్యం క్షీణించడంతో గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆమరణ నిరాహార చేస్తున్న కులను బి.సి జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్, పలు బీసీ సంక్షేమ సంఘం నాయకులు సందర్శించి పరామర్శించారు. ఆస్పత్రిలో సైతం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వీరి దీక్షకు మద్దతుగా అన్ని జిల్లాల్లో, నియోజకవర్గాల్లో, మండలాల్లో, గల బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వం సమగ్ర కుల గణనచేపట్టే విధంగా, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు ఉద్యమాలను తీవ్రతరం చేయాలని వారు పిలుపునిచ్చారు.




# వినాయక చవితి ఉత్సవాలు జరుపుకునేవారు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి

**– డీఎస్పీ రవిచంద్ర.**

**అక్షర విజేత:చింతలపూడి**జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని చింతలపూడి, తడికలపూడి, ధర్మాజీ గూడెం, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎవరైతే వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని అనుకుంటారో వారు పోలీసు వారి అనుమతి తీసుకోవాలని పోలీసు వారు దానికి సంబంధించి ప్రత్యేకమైన అప్లికేషన్ తయారు చేశారని ఆ మండలాల ఎస్ఐలను కలవాలని ఆ మండపం ఎక్కడైతే పెట్టాలని అనుకుంటున్నారో ఆ స్థలానికి సంబంధించిన యజమాని వద్ద నుండి ఎన్ఓసి సర్టిఫికేట్ మండపానికి వాడుకునే కరెంటు సప్లై గురించి ఎలక్ట్రికల్ ఏఈ దగ్గర నుండి సర్టిఫికెట్ తీసుకొన వలసిందిగా టెంపరరీ కనెక్షన్ గాని హౌస్ కనెక్షన్ గాని ఏ ఈ దగ్గర నుండి అప్లికేషన్ తీసుకోవాలన్నారు. అప్లై చేసుకునేటప్పుడే ఆర్గనైజర్స్ ఎవరు ఎవరు ఉంటారు ఏ ప్రోగ్రామ్స్ జరుగుతాయో ఆ అప్లికేషన్ లో మెన్షన్ చేసుకోవాలని ప్రతిరోజు రోజువారి జరిగే కార్యక్రమాలు ప్రతిరోజు అక్కడ ఉండే వాలంటీర్స్ రోజువారి జరిగే కార్యక్రమాల్లో ఒక మనిషి అక్కడ ఉండి జాగ్రత్తగా చూసుకోవాలని ఎవరు



వచ్చారో ఏదో చేశారు అని ప్రతిరోజు రాత్రిపూట ఒక మనిషిని కాపలా ఉంచాలని డిఎస్పి అన్నారు. ఎవరైతే వినాయక మండపాలు ఏర్పాటు చేశారో వాళ్లు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు మండపాలు ఏర్పాటు చేసుకుని సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవాలని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీ తో పాటు చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్,చింతలపూడి,ధర్మాజీగూడెం ఎస్ఐ లు పాల్గొన్నారు.

# రుణమాఫీకై దరఖాస్తు చేసుకున్న రైతుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తాం

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్, బాల్కొండ మండలాల్లోని రైతు రుణమాఫీ వర్తించని రైతులు, వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకుంటే రైతుల ఇంటికి స్వయంగా వెళ్లి వారి కుటుంబ వివరాలను సైతం సేకరించేందుకు వ్యవసాయ అధికారులు ఆయా గ్రామాల్లోని రుణమాఫీ కానీ ప్రతి రైతు కుటుంబాలను సందర్శించి వివరాలు సేకరించినందుకు వ్యవసాయ అధికారులకు సహకరించాలని మోర్తాడ్, బాల్కొండ ఏవో వ్యవసాయ శాఖ అధికారులు హరీష్, లావణ్యలు కోరారు.



మండలాల్లోని ఆయా గ్రామాలలో రుణమాఫీ కానీ రైతులను దరఖాస్తు చేసుకోవాలని రైతులకు వివరించారు. అంతేకాకుండా రైతు రుణమాఫీ వర్తించని రైతులు దరఖాస్తు చేసుకున్నవారు, వారి ఇంటికి స్వయంగా వ్యవసాయ అధికారులు వెళ్లి పూర్తిస్థాయి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, రైతు భరోసా యాప్ లో వ్యవసాయ అధికారులతో పాటు డౌన్లోడ్ చేయవలసి వస్తుందని, గ్రామాల్లోని రైతుల ఇంటికి వచ్చే వ్యవసాయ శాఖ అధికారులకు రుణమాఫీ వర్తించని రైతులు సహకరించాలని మోర్తాడ్, బాల్కొండ మండలాల వ్యవసాయ అధికారులు హరీష్, లావణ్యలు కోరారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ప్రాథమిక సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో గల బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి అధ్యక్షతన మండల బిజెపి కార్యకర్తల ప్రత్యేక సమావేశం, బిజెపి పార్టీ ప్రాథమిక సభ్యత నమోదు కార్యక్రమంపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ నాయకులు మల్కన్న గారి మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు, మహిళలకు, దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజలకు అమలు చేస్తున్న 29పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. బిజెపి పార్టీ సభ్యత నమోదుపై నాయకులకు, కార్యకర్తలకు మల్కన్న గారి మోహన్ పలు సూచనలు, సలహాలను క్షుణంగా



వివరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్, ఉపాధ్యక్షులు కొండ గణశ్యామ్, శక్తి కేంద్రాల ఇంచార్జ్ నాయకులు అయోధ్య నరసయ్య, గడ్డం శ్రీనివాస్, గంగేశ్వర్, విట్టల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ ఏడిఏ గా ఆర్.కె శ్రీనివాసరాజు బాధ్యతలు స్వీకరణ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ ఏడిఏ గా ఆర్.కె శ్రీనివాసరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భీంగల్ ఏ.డి.ఏ గా విధులు నిర్వర్తించిన కె.మల్లయ్య బదిలీపై వెళు న్న సందర్భంగా, నూతనంగా వచ్చిన భీంగల్ ఏ.డి.ఏ శ్రీనివాస్ రాజుకు, బదిలీపై వెళ్తున్న భీంగల్ ఏ.డి.ఏ గా విధులు నిర్వర్తించిన మల్కయ్య, భీంగల్ మండల పరిధిలోని మోర్తాడ్ మండల ఏ.వో హరీష్, కమ్మర్ పల్లి ఏ.వో రమ్యశ్రీ, బాల్కొండ మండల ఏ.వో లావణ్య, మండల ఏ.వో అబ్దుల్ మాలిక్, ఆయా మండలాల ఏ.ఈ.వో లు కే.రంజిత్, మహేష్, లక్ పతి, ఆయా మండలాల్లోని, గ్రామాల్లోని, సీడ్స్ దుకాణ దారులు, రైతులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరాజును, ఏడు సంవత్సరాలుగా భీంగల్ ఏడిఏ గా విధులు నిర్వర్తించిన మల్లయ్యను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలువు వ్యవసాయ శాఖఅధికారులు మాట్లాడుతూ భీంగల్ ఏడిఏ మల్లయ్య నిత్యం అటు రైతులకు, ఇటు వ్యవసాయ శాఖ అధికారులకు



అందుబాటులో ఉంటూ పలు పంటలపై సలహాలు, సూచనలు అందిస్తూ ప్రేమ భావంతో సేవలందించారని వారు కొనియాడారు. నూతనంగా భీంగల్ ఏడీఏగా వచ్చిన శ్రీనివాసరాజు సైతం రైతులకు, వ్యవసాయ శాఖ అధికారులకు అందుబాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయా మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓ లు, రైతులు కోరారు.

# జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల సాంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల బృందం మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లోని మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్ పట్ల అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వారు కేంద్ర, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోర్తాడ్ లో గల సాంస్కృతి గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్లే కార్డులు పట్టుకొని, ఉపాధ్యాయుల బృందం సైతం కేంద్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం పట్ల, పలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతి గ్లోబల్ స్కూల్ మోర్తాడ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల బృందం మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూన్న జూనియర్ డాక్టర్ పట్ల అత్యాచారం చేసి హత్య చేయడం, దుర్మార్గ చర్యని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ తలెత్తకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్లోని రాష్ట్ర ప్రభుత్వం అత్యాచారం, హత్య చేసిన నిందితులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి, వారి కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య పట్ల ప్రతి ఒక్కరు ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు దోషులకు శిక్ష పడేవరకు కొనసాగించాలని మోర్ సాంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం కోరారు.




# విద్యార్థినులు జాగరూకతతో ఉండాలి...

## మహిళా శిశు సంక్షేమ శాఖ

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** విద్యార్థినులు, మహిళలు తమ హక్కుల పరిరక్షణ కోసం జాగరూకతతో మెలగాలని మహిళా శిశు సంక్షేమ సాధికారత కేంద్రం ప్రత్యేక ప్రతినిధి కవిత అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ బుద్దిరాజ్ అధ్యక్షతన మహిళా సాధికారతపై జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో మహిళలు, విద్యార్థినులు తమ పట్ల సమాజంలో జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపుల నుండి రక్షణ కోసం అప్రమత్తతతో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ విద్యపై శ్రద్ధ వహిస్తూ ఉన్నత చదువులు చదవాలన్నారు. సమాజంలో తమ స్నేహితులను, మహిళలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాము తమ పరిరక్షణ కోసం పాటుపడుతూ, ఇతరులను సైతం చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా బాలిక శిశు సంరక్షణ, మహిళా సంరక్షణ, బాల్య వివాహాలను అరికట్టడం వంటి అంశాలలో విద్యార్థులు చైతన్యవంతంగా ఉండాలని అన్నారు. అలాగే తమ ఆత్మ పరిరక్షణ కోసం ఎదిరించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, తమకు కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలపై విద్యార్థినులుపై జరుగుతున్న లైంగిక వేధింపులు దాడులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న న్యాయ సాధికారతను, పోలీసు వ్యవస్థను, మహిళా సాధికారతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బుద్దిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా చదువుపై శ్రద్ధ వహిస్తూ సమాజంలో ఉన్న రుగ్మతలను అరికట్టడానికి కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్థులు ఎక్కడ తాము తప్పు చేయకుండా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నరసయ్య కళాశాల అధ్యాపకులు తదితరలు పాల్గొన్నారు.




# డేరంగుల లక్ష్మయ్య దశాదిన కర్మలో కాంగ్రెస్ నాయకులు

**అక్షరవిజేత,చారకొండ:** చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు డేరంగుల లక్ష్మయ్య ఇటీవల గుండెపోటుతో హటాస్మత్



గా మరణించడం జరిగింది.బుధవారం వారి స్వగృహంలో దశాదిన కర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చంద్రాయన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బాదగోని సాంబయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సొప్పరి పర్వతాలు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చెలికేశ్వరం నారయ్య,ఉపాధ్యక్షులు కోట్ర సురేష్,ప్రధాన కార్యదర్శి డేరంగుల అల్లాజి, కోశాధికారి కొమ్మ గోని బాలస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరేబియన్ మండి బిర్యాని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపం లో నూతనంగా ఏర్పాటు చేసిన మా అరేబియన్ మండి బిర్యాని సెంటర్ ను బుదవారం ప్రారంభించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం దినదినాభివృద్ధి చెందుతుందని యువత అన్ని రంగాల్లో రాణించడంతోపాటు వ్యాపార రంగంలో కూడా ముందు వరుసలో ఉండాలని అన్నారు.బిర్యానీ సెంటర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు, వినియోగ దారుల మన్నన పొందుతూ నాణ్యమైన వస్తువులతో హోటల్ నడిపించి, హోటల్ మంచి గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు సమీర్, రమేష్ గౌడ్, కొండల్ రెడ్డి, చిటుకుల శివారెడ్డి, అభిషేక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనిక్ యూనిసెక్స్ బ్యూటీ సెలూన్ టాటూస్ ప్రారంభం



**అక్షర విజేత /ఎల్బీ.నగర్** వనస్థలిపురం హయత్ నగర్ శాంతినగర్ కాలనీ లో యజమాని బృహస్పతి అనిక్ యూనిసెక్స్ బ్యూటీ సెలూన్ టాటూస్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అతి తక్కువ ధరలకు పలు రకాల హెయిర్ కట్స్ ఈ సెలూన్ లో లభిస్తాయని 50 వ బ్రాంచి ని ఇక్కడ నూతనంగా నెలకొల్పడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బంధు మిత్రులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## అంగన్వాడిలో కలెక్టర్ కూతురు

ఆసిఫాబాద్కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తమ మూడు సంవత్సరాల కూతురు స్వర ను అంగన్వాడీ కేంద్రానికి పంపి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే దంపతులు ఆదర్శంగా నిలిచారు.ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తన 3 ఏళ్ల కూతురు స్వరాను ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంగన్వాడి స్కూల్ లో చేర్పించారు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో కూర్చుని ఆట వస్తువులతోఆడుకుంటు అంగన్వాడి కేంద్రంలో వండిన భోజనం తింటున్న దృశ్యాలు అందరినీ అలరించాయి. కార్పొరేట్ పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలలే మిన్న అనే అక్షర సత్యాన్ని కలెక్టర్ దంపతులు గుర్తించారు. అంగన్వాడీ కేంద్రాల్లో శిశువులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను గుర్తించి ఆదర్శంగా నిలిచారు కలెక్టర్ దంపతులు.

## మోడికి బి టీంగా రేవంత్

సూర్యాపేట..జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మోడీకి బీ.టీంగా పని చేస్తున్నాడు. ఏనాడైనా బిజెపిలో గుంపగొత్తుగా విలీనం అయ్యేది తెలంగాణ కాంగ్రెస్ ,రేవంత్ రెడ్డి మాత్రమే. మా ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై కాంగ్రెస్ బీజేపీలు నీచాతి నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. సోయి లేని వ్యాఖ్యలు చేస్తున్నారు. సాక్షాత్తు సుప్రీంకోర్టు జడ్జిలని తప్పు పట్టేలా విమర్శలు చేస్తున్నారు.. మేము మొదటి నుంచి చెప్తున్నాం తెలంగాణలో కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేస్తున్నాయి. అసలు లిక్కర్ స్కామ్ అనేది ఒట్టి ఫాల్స్. అదంతా బిజెపి కుట్ర ..కేజ్రీవాల్ ని,, కేసీఆర్ ను అణగ దొక్కాలని బిజెపి ఆడిన నాటకం లిక్కర్ స్కాం. నిన్న సుప్రీంకోర్టు జడ్జిలు ప్రశ్నలు అడుగుతుంటే ఈడీ, సిబిఐలు విలవిలలాడాయి.. నీళ్లు నమిలారు... సిబిఐ ,ఈడీలు పెట్టిన చెత్త కేసులలో లిక్కర్ స్కామ్ ఒకటని అన్నారు.

## బిజేపీ, బిఆర్ఎస్ కుమ్మక్కుతోనే బిఆర్ఎస్ నేతకు బెయిల్

**కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జీ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల, ఆగస్టు 28 ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జీ జువ్వాడి నర్సింగరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతకు బెయిల్ వస్తుందన్న విషయం ఊహించిందేనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే బెయిల్ వచ్చిందని నర్సింగరావుపేర్కొన్నారు. మొన్నటివరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూశారని... కానీ పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని నర్సింగరావు ఆరోపించారు. బీజేపీకి బీఆర్ఎస్ దాసోహం అయిందని... కేటీఆర్, హరీశ్ లు ఢిల్లీలో బీజేపీ నేతలకు ఆపద మొక్కులు మొక్కారని వ్యంగ్యం ప్రదర్శించారు. బీజేపీ నేతల ఇళ్ల చుట్టూ తిరిగి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని, తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇక బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందని నర్సింగరావు అన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రామడుగుమంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో జూనియర్ విభాగంలో పాల్గొని ప్రతిభను కనబరిచిన కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల కు చెందిన విద్యార్థులు కే అశ్విత్ తొమ్మిదవ తరగతి బి వరుణ్ తేజ్ ఏ ప్రవంతి ఎం అక్షర ఎనిమిదవ తరగతికి చెందిన విద్యార్థులు సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైనారు. వీరు అక్టోబర్ నెలలో హర్యాన రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి, అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజేంద్రప్రసాద్ బిఎడ్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వినతి పత్రం డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో**



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ బి ఎడ్ కళాశాల యాజమాన్యం (ఎన్ సిటీ ఈ), ప్రమాణాలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకే ప్రాంగణంలో మూడు కళాశాలలో నిర్వహిస్తున్నారు ఈ విషయం తెలిసిన కాకతీయ యూనివర్సిటీ అధికారులు తనిఖీలు నిర్వహించగా తేట తేలమైంది. జాతీయ ఉపాధ్యాయ విద్యా సంస్థ (ఎన్ సి టి ఈ ), నిబంధనలు పాటించని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ బి.ఎడ్ కళాశాల పై యూనివర్సిటీ అధికారులు చర్య నిమిత్తం ప్రస్తుతం కౌన్సిలింగ్ నందు ఆ కళాశాల పేరును తొలగించడం జరిగింది కానీ సదరు యాజమాన్యం తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని తిరిగి కళాశాల కొనసాగిస్తున్నారు అంతేకాకుండా అదే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ గిరిజన డిగ్రీ కళాశాలకు నేటికీ అద్దె సుమారు రెండు కోట్లు చెల్లించడం జరిగింది. (ఎన్ సి టి ఈ), ప్రమాణాలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకే ప్రాంగణంలో మూడు కళాశాలలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ బి.ఎడ్ కళాశాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించి ప్రభుత్వ గిరిజన కళాశాల పేరిట చెల్లించిన అద్దె సుమారు రెండు కోట్ల రూపాయలను రికవరీ చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) , కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బుధవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకనంద్ గొడిసెల కార్తీక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జారేకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికి తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట మండలంలో మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నేరుగా ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేసి. వారి సమస్యలు తెలుసుకుంటూ. మీకు అండగా నేనుంటా అని భరోసా ఇస్తున్న,నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఈ కార్యక్రమానికి ప్రజలు ఆనందోత్సవంతో ఎమ్మెల్యే జారేకు బ్రహ్మరథం పట్టారు మళ్లీ మీరే గెలవాలి మీతోనే ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం.చంద్రుగొండ మండల కేంద్రంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో నివసిస్తున్న గ్రామస్తులు వారికిచ్చిన ఇళ్లు వర్షాలకు కురుస్తూ శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, స్లాబ్ పెచ్చులుడుతున్నాయని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణకి తెలియజేసి దరఖాస్తు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మత్తులు చేపించి ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు అలాగే ఎస్సీ కాలనీలో స్మశాన వాటికకు దారి లేక ఇబ్బందులకు గురవుతున్నారని. స్థానిక కాంగ్రెస్ నాయకులు ద్వారా తెలుసుకొని స్మశాన వాటికను పరిశీలించి త్వరలోనే స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు. సుంకవల్లి వీరభద్రరావు. చిన్నంశెట్టి సత్యనారాయణ. సుంకవల్లి శంకర్ బాబు. కానూరి మోహన్రావు. నంద్రు రమేష్. పణి.నవీన్.నార్లపాటి అశోక్. పి కృష్ణకుమారి.జోషి. వెల్పుల నాగమహేశ్వరరావు.ఉప్పల సతీష్. ఉప్పల బ్రహ్మేంద్రరావు. నల్లపు నరసింహారావు. నరాల శ్రీను.జగదీష్.అబ్బులు. తమ్మిశెట్టి శ్రీను. కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా సిరుపూర్ గ్రామంలో ఆయిల్ ఫామ్ మొక్కలను రైతు ఆదే ప్రవీణ్ కుమార్ భూమిలో నాటడం జరిగింది. ఈ సందర్భంగా రైతు ఆదే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో బంగారు భవిష్యత్తు ఉంటుందనీ, వ్యవసాయ కూలీల కొరత ?ఆర్థిక భారం పెట్టుబడులు పెరిగి ఇక్కట్లు పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు ఉపయోగపడుతుందని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని మోపాల్ మండలం సిరుపూర్ గ్రామంలో తన నాలుగున్నార ఎకరాల భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటించనని ఇప్పుడున్న పరిస్థితులల్లో ఆయిల్ ఫామ్ పంట వైపు రైతులు మొగ్గు చూపాలని తెలిపారు.? ఆయిల్ ఫామ్ సాగుకు మన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నదని, ఒక్క ఆయిల్ ఫామ్ మొక్క 193 రూపాయలు వుంటే అందులో సబ్సిడీ కింద రూ.173 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందనీ కేవలం రైతు ఒక్క మొక్కకు రూ.20 రూపాయలు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఆయిల్ ఫామ్ లో అంతర పంటల నిర్వహణకు ఎకరానికి 4200 రూపాయాల చొప్పున నాలుగు సంవత్సరాల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందనీ ఇంకా డ్రిప్ సబ్సిడీ కింద ఎస్టీ, ఎస్సీ రైతులకు వంద శాతం సబ్సిడీకీ అర్హులనీ (ఐదు ఎకరాల వరకు), చిన్న, సన్నకారు రైతులయితే 90 శాతం సబ్సిడీకీ అర్హులన్నారు. మిగతా రైతులు 80 శాతం, ఐదు ఎకరాల వరకు అర్హులని ఆయిల్ ఫామ్ చట్టం 1993 ద్వారా రైతులకు పరిరక్షణ కల్పిస్తుందనీ తెలిపినారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతరం పంట రావడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. తెగుళ్లు, చీడ పీడలు ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువనీ ఆయిల్ ఫామ్ సాగులో ఖర్చులు కూడా తక్కువనీ, ఇంకా కూలీలా అవసరం కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఒక వ్యక్తి పది ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ తోటను సులువుగా పర్యవేక్షించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియునిక్ కంపెనీ ఇంచార్జ్ గణేష్, ఆదే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి

నల్గొండనాగార్జునసాగర్ కు వరద ఉధృతి పెరిగింది. 14 క్రస్ట్ గేట్లను.. 5 అడుగుల మేర పైకెత్తి.. 1,13,400 క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల చేసారు. కుడి, ఎడమ కాలువలకు, మెయిన్ పవర్ హౌస్ ద్వారా విద్యుత్తు ఉత్పత్తి కొనసాగుతోంది. ఇన్ ఫ్లో : 1,62,864 క్యూసెక్కులు. -ఔట్ ఫ్లో: 1,62,864 క్యూసెక్కులు. నీటి మట్టం: 590 / 590 అడుగులు. నీటినిల్వ సామర్థ్యం: 312 / 312 టీఎంసీలు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అక్షరవిజేత కోదాడ అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలో దుస్తులు ధరించి అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ,రాష్ట్ర కమిటీ నాయకులు కొండపల్లి వాసు,జిల్లా ఆర్గనైజర్ జగనీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## దోమల నివారణ పై పంచాయతీ సిబ్బంది చర్యలు



అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ గ్రామపంచాయతీ పరిధిలో గల వార్డులో వీధుల్లో దోమల నివారణకై గ్రామ పంచాయతీ సిబ్బంది స్ప్రే చేయడం జరిగింది. ఎటువంటి రోగాలు వ్యాప్తించకుండా రోగ నివారణకు చర్యలు చేపడుతున్నామని గ్రామపంచాయతీ సిబ్బంది పేర్కొన్నారు.

## చారకొండ మండలంలో పోచమ్మ బోనాలు

### గ్రామ దేవతలకు మొక్కలు తీర్చుకున్న ఎమ్మెల్యే



అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండలం తో పాటు మర్రిపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని బోనాలను తిలకించారు. చారకొండలో అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. మర్రిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు,గ్రామ ఆడపడుచులు బోనాలను గ్రామాలలో వీధుల వెంబడి తిరుగుతూ డప్పు వైద్యాలతో దేవాలయం దగ్గరకు చేరుకొని అమ్మవారికి ధూప నవిద్యాలు సమర్పించారు.గ్రామంలో బోనాలు కనులు విందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్,శేఖర్ గౌడ్,జెసిబి వెంకటయ్య,కాంగ్రెస్ యువ నాయకులు గణేష్ గౌడ్,కుకుడాల శ్రీను,వెంకట్ రెడ్డి,గ్రామ పెద్దలు,ఆడపడుచులు,యువతీ యువకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు సంభోజి శేఖర్



అక్షర విజేత,చొప్పదండి: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయాలని తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంభోజి శేఖర్ జిల్లా కలెక్టర్ ను జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు ఈమెకు వారికి వినతి పత్రాన్ని అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేస్తున్నారని అన్నారు కానీ ప్రత్యేక ఉపాధ్యాయులుగా మండల కేంద్రాలలో భవిత కేంద్రాలలో ప్రత్యేక ఉపాధ్యాయులుగా విధులను నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వము గుర్తించడం లేదని అన్నారు ప్రత్యేక బిఈడి శిక్షణ పొందిన ఈ ఉపాధ్యాయులు భవిత కేంద్రంలో మానసిక అంగవైకల్య తదితర వికలాంగుల విద్యార్థులకు విద్యాబోధన తోపాటు వారిలో మానసిక పరివర్తనకు కృషి చేస్తున్నారని అన్నారు వారి కృషిని గుర్తించి సెప్టెంబర్ ఐదున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు భవిత కేంద్రాలలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని కోరారు

## డ్రైనేజీలపై నిర్మాణాలతో అస్తవ్యస్తంగా అరకులోయ.

**వర్షాలకు రోడ్లపైనే ప్రవహిస్తున్న కాలువల నీరు.**

**అగచాట్లు పడుతున్న వాహన చోదకులు పాదచారులు.**

**పట్టించుకోని అధికారులు.**



అక్షర విజేత అరకులోయ :ప్రముఖ పర్యటక కేంద్రమైన అరకులోయ టౌన్ షిప్ లో,పరిసర ప్రాంతాలలో డ్రైనేజీల పైన నిర్మాణాలు జరుగుతుండడం వలన ఆంధ్ర ఊటి అందాల అరకులోయ అస్తవ్యస్తంగా మారుతుంది.కాలువలపై ఎక్కడికక్కడ నిర్మాణాలు జరగడం వలన అపారిశుధ్యం విలయతాండవం చేస్తుంది.




ప్రధానంగా వర్షాలు పడే రోజులలో కాలువల నీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోతూ దుర్వాసన వెదజల్లుతూ ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేస్తుంది. . పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నప్పటికీ డ్రైనేజీలపై నిర్మాణాలు ఉండడం వలన పారిశుద్ధ్య పనులకు కూడా తీవ్ర ఆటంకము ఏర్పడుతుంది. వర్షాకాలంలో అయితే కాలువల నీరుకు వరసపు నీరు తోడై రోడ్లపైనే ఎక్కడికక్కడ కుప్పలు తెప్పలుగా చెత్తాచెదారం పేరుకుపోతుంది. .దీనివలన దోమల బెడద ఎక్కువై ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. .ఇది ఇలా ఉండగా డ్రైనేజీలపై నిర్మాణాలు వలన, కాలువల నుండి వచ్చే మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తుండడం వలన పాదచారులు దుర్వాసన భరిస్తూ నడవలేక , ఫుట్పాతులపై ఆక్రమణల వలన అక్కడ నడిచేందుకు వీలు లేక అనేక అగచాట్లు పడుతున్నారు.. .ఇక పర్యాటకుల ఆవేదన అయితే వర్ణనాతీతం అని చెప్పక తప్పదు. వాహనాలు నిలుపుకునేందుకు సరైన స్థలం లేక, రోడ్డుపైన ఎక్కడకక్కడ పేరుకు పోయే చెత్తాచెదారంతో ముక్కు మూసుకొని నడవలేక, ఫుట్ పాతులపై వెళ్లేందుకు అవకాశం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలపై నిర్మాణాలతో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉండి పోతున్నారు అర్థం కావడం లేదని అరకులోయ పట్టణ ప్రజలు ఇతర ప్రాంతాల గిరిజనులు వాపోతున్నారు ప్రధానంగా అరకులోయ పట్టణంలో మయూరి సిల్క్ హౌస్ రోడ్డు, నాగరాజు టీస్టాల్సందు రోడ్డు, సీకాలనీ, బీకాలనీ, హాస్పిటల్ రోడ్డు, పోలీసు స్టేషను పక్క సందు రోడ్డు ఇలా అరకులోయ పట్టణ పరిసరాలలో ఎక్కడి కక్కడ , డ్రైనేజీలపై నిర్మాణాలువున్నాయి. డ్రైనేజీ పైన నిర్మాణాల జరుగుతున్నప్పుడే పంచాయితీ అధికారులు ఎందుకువాటిని నిలుపుదల చేయడం లేదని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. పంచాయతి అధికారులూ మౌనం వలనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనిప్రజలు అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఏ పీవో అభిషేక్,జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అరకులోయ పట్టణంలో డ్రైనేజీలపై జరుగుతున్న నిర్మాణాలను తక్షణమే తొలగించాలని , సహక రిస్తున్న పంచాయతి, ఇతర అధికారులు.. పై కూడా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ఆదివాసీ ప్రజానీకంతో పాటు పలు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు .

## అధ్వానంగా నిషానిగూడ గ్రామ పై రహదారి..

### సీసీ రోడ్డు నిర్మించాలని గిరిజనుల వినతి

అక్షర విజేత అరకులోయ అరకులోయ మండలంలోని పెద్దలబుడు మేజర్ పంచాయితీ పరిధిలోకి వచ్చే నిషానిగూడ గ్రామ పై రహదారి అత్యంత అధ్వానంగా ఉండడంతో పాదచారులు, వాహన చోదకులు అనేక ఆగచాట్లు పడుతున్నారు. అరకులోయ పట్టణానికి అతి సమీపంలోనే నిషానిగూడ గ్రామం ఉన్నప్పటికీ ఈ గ్రామ పై రహదారి అభివృద్ధిపై ఎందుకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిషానికూడా గ్రామ కింది రహదారికి మోక్షం లభించిందని అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పై రహదారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని గ్రామ గిరిజనులు చెబుతున్నారు. దీనివలన వర్షాకాలం, శీతాకాలం, వేసవి కాలం తో సంబందం లేకుండా అనునిత్యం ఈ రహదారులో ప్రయాణం చేయడానికి ఇబ్బందుల ఎదుర్కో ంటున్నమని నిశాని గుడ గ్రామ





పై రహదారిలో నడిచే పాదచారులు, వాహన చోదకులు వాపోతున్నారు. అనవసరమైన ప్రాంతాలలో లక్షలు ఖర్చుచేసి సిసి రోడ్లు నిర్మించే పాలకులు అధికారులు అవసరమైనచోట కేవలం 200 మీటర్లు పొడవు ఉండే ఈ రహదారికి సీసీ రోడ్డు ఎందుకు నిర్మించడం లేదని ఆది వాసి ప్రజలు ఆధికారుల తీరుపై మండి పడుతున్నారు.కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో వుండడం,పంచాయితీలకు పుష్కలముగా నిధులు విడుదలచెయ్యడంతో ఆనిధులలో కొంత మేర నిసాని గుడ గ్రామ పై రహదారి అభివృద్ధికి కేటాయించి సీసీ రోడ్డు నిర్మించాలని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు కూడా ఆ రహదారిని పరిశీలించి సిసి రోడ్డు నిర్మాణానికి ఎంత వ్యయం అవుతుందో అంచనా వేసి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆ రహదారిలో ప్రయాణించే వాహన చోదకులు పాదచారులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మండల కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారంతా హెచ్చరిస్తున్నారు.

అక్షర విజేత

# టికెట్ రాయితీ లేకుండా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలి

## రవాణా శాఖ మంత్రికి వినతిపత్రం



అక్షర విజేత వేములవాడ రాష్ట్రంలోని అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి టికెట్ రాయితీ లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సు సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే (ఐ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా యూనియన్ పక్షాన జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి దేవేందర్, వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ పుట్టపాక లక్ష్మణ్ లు వినతి పత్రం సమర్పించారు.బుధవారం వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను మంత్రి పొన్నం,విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారికి ఆత్మీయ సన్మానం చేసి సత్కరించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయాలని క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, కార్యదర్శి మహేష్ ఒక వినతిపత్రం సమర్పించారు.దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి...ఆ దిశగా చర్యలు హామీ ఇచ్చారు.వేములవాడ ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు రేగుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి సంపత్, కోశాధికారి నరేష్, సభ్యులు ఉల్లందుల మల్లేశం,పవన్ కుమార్, సాయిబాబా,గుడిసె కిషన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తూపకారి శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి కొత్త హరిబాబు జర్నలిస్టులు జనార్ధన్,కలీం పాషా, అమరగొండ కిషన్, బుజ్జన్న ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా జి ఎన్ ఆర్ పాలీ క్లినిక్ ప్రారంభోత్సవం



అక్షర విజేత/ఎల్బీ.నగర్ హయత్ నగర్ ఎల్లారెడ్డి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన జీఎన్ఆర్ పాలీ క్లినిక్ ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథులుగా హయత్ నగర్ మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి,కొప్పుల నర్సింహా రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి పాల్గొని హాస్పిటల్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాలనీ వాసులకు అతి సమీపంలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని,అదేవిధంగా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ ఫీజు పరిమితికి ఉండే విధంగా,ప్రతి పేదవానికి కూడా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందేలా చూడాలని హాస్పిటల్ యాజమాన్యానికి వారు సూచించారు.అత్యాధునిక వైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పేదలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని , రోగులకు సేవలు అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , నాయకులు సూర్య నాయక్ , నర్సింహా రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి:

## సిపిఎం, సిపిఐ నాయకులు వాసుదేవ రెడ్డి, సురేందర్ రెడ్డి.



అక్షర విజేత, కరీంనగర్: విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ, సిపిఎం నాయకులు మిల్కూరి వాసుదేవరెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద విద్యుత్ పోరాట అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 2000 సంవత్సరం ఆగస్టు 28న సిపిఐ, సిపిఎం, వామపక్షాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్ బాగ్ లో అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపిందని, ఈ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను పొట్టనపెట్టుకున్నారని, 27 మందికి పైగా కాల్పుల్లో గాయపడి నెలలు తరబడి చికిత్స పొంది నేడు జీవిస్తున్నారని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గుర్రాలతో తొక్కించడం, భాష్పవాయువు గోళాలు ప్రయోగించడం, రబ్బరు బుల్లెట్లను వేయడం అనంతరం బుల్లెట్లతో కాల్చి చంపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ ప్రవేటీకరణ ఆపాలని పెద్ద ఎత్తున 100 రోజులపాటు సిపిఎం, సిపిఐ వామపక్షాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం సమరశీలంగా జరిగిందని, నాటినుండి దాదాపు 15 సంవత్సరాల పాటు కరెంటు చార్జీలు ఏ ప్రభుత్వం పెంచలేదన్నారు. నాటి పోరాట ఫలితంగా విద్యుత్ ప్రైవేటీకరణ ఆగిందన్నారు. నేడు మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సవరణ చట్టం 2020 తీసుకువచ్చి రైతులు, ప్రజల పైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్ల బిగిస్తారని, మీటర్లకు చార్జీలు నెలకు రైతులు 3000 నుండి 3500 వరకు చెల్లించాల్సి వస్తుందని, నేడు గృహ వినియోగదారులు, ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థలకు మూడు కేటగిరీలుగా స్లాబులు పెట్టి చార్జీలు పెట్టారని, నేడు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని, ఇది ఏమి లేకుండా ఒకటే స్లాబు పెట్టి పెట్టుబడిదారులకు, వాణిజ్య, వ్యాపారులకు కుటుంబ వినియోగదారులకు అందరికీ ఒకటే స్లాబు పెట్టి దోపిడి చేసేందుకు ప్రైవేటు సంస్థలకు విద్యుత్తును అప్పగించేందుకు కాంట్రాక్టు లైసెన్స్ పద్ధతి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం లేకుండా భారాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. నేటి వరకు విద్యుత్ సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి జాబితాలో ఉన్నదని, దీన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఖాతర్ చేయకుండా ఫెడరల్ వ్యవస్థకు ముప్పు తెచ్చే విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవైటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, సిపిఎం నాయకులు తిరుపతి, గజ్జల శ్రీకాంత్, పున్నం రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలువాల సదానందం, న్యాలపట్ల రాజు, సదాశివ, సిపిఎం నాయకులు రాయికంటి శ్రీనివాస్, రోహిత్, బోగేష్, ఆకాష్ సిపిఐ నాయకులు యుగంధర్, మచ్చ రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు స్వాధీనం

ఆదిలాబాద్ ఇంద్రవెల్లి మండలంలోని సాలెగూడ శివారులో గిరిజన రైతులు పండిస్తున్న గంజాయి పంటను పోలీసులు గుర్తించారు. ఇంద్రవెల్లి ఎస్సై సునీల్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నైతం జ్యోతిరామ్, నైతం మంతులు తమ చేనులో పత్తి పంట మధ్యలో 50 గంజాయి మొక్కలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

# స్వల్పకాలిక ఉపాధి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం.



అక్షర విజేత అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నివాసనుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థలో స్వల్పకాలిక ఉచిత శిక్షణ కోర్సుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద ఉచిత స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు.టైలరింగ్ శిక్షణ పై ఆసక్తి కలిగిన పదో తరగతి విద్యార్హత కలిగిన,16 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు వచ్చే సెప్టెంబర్ రెండవ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ప్రకటనలో కోరారు.ఉచిత శిక్షణ మూడు నెలల కాలం పాటు ఉంటుందని దీన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు 9177517373,9493915401 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ ప్రకటనలో తెలిపారు.

# పీహెచ్‌సీ తనిఖీ



: అక్షర విజేత/ చందూరు : చందూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని సీజనల్ వ్యాధులు, జ్వర సంబంధిత కేసుల గురించి మండల వైద్యాధికారి డాక్టర్ మాస రాజును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఆయన వెంట జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ సంధ్య బ్లెస్సి, సూపర్వైజర్లు రూస్సీ, విజయ మరియు ఆస్పత్రి సిబ్బంది లక్ష్మి, వెంకన్న ,పద్మ, రజని, సతీష్ తదితరులు ఉన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే



అక్షర విజేత భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నూతనంగా ఐపిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అంకిత్ కుమార్ సంకవార్ ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి. ఐపిఎస్ ని శాలువాతో సన్మానించిన. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, యూత్ నాయకులు ఆకుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# వాలయం,హనుమాన్ గుడి భూమి పూజ



అక్షర విజేత గజ్వేల్ మల్లన్న సాగర్ లో ముంపు గురైన ఎర్రవల్లి గ్రామంలో ఇంతకుముందు గ్రామంలో పురాతన కట్టడంతో ఉన్న శివాలయం,హనుమాన్ గుడి మల్లన్న సాగర్ లో మునిగిపోవడం వల్ల ఎర్రవల్లి గ్రామస్తులు ఇప్పుడు వున్న ఆర్ %డ% ఆర్ కాలనీ లో శివాలయం,హనుమాన్ గుడి నిర్మాణం కోసం గ్రామస్తులు అందరు కలిసి శ్రీరామలింగేశ్వర ఆలయ కమిటీ సొసైటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. బుధవారం శివాలయం హనుమాన్ టెంపుల్ నిర్మాణం లో భాగంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివాలయం హనుమాన్ గుడి పునరాభివృద్ధి కోసం ప్రభుత్వం అలాగే దాతల సహకారంతో ఒక అద్భుతమైన శివాలయం నిర్మించాలన్న భావనతో ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ సొసైటీ అధ్యక్షుడు ఉట్కూరి రత్నారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పండితులు పవన్ పంతులు,శివ పంతులు వారి వేదమంత్రాలతో పూజని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఆలయంలో జగిత్యాల డీఎస్పీ పూజలు

జగిత్యాల,శ్రీ లోక మాత పోచమ్మ తల్లి దేవాలయలో బుధవారం జగిత్యాల డీఎస్పీ దుర్శెట్టి రఘు చందర్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయం 62వ వార్షికోత్సవం తేదీ:30-08-2024 శుక్ర వారం నుండి 02-09-2024 సోమవారం వరకు జరుగు ఉత్సవ ప్రచార రథంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, నాగమల్ల మనోహర్, గాజోజి రాజగోపాల్ చారి, రాఘవ చారి, అయిలా చంద్ర ప్రకాశ్, తుమ్మనపెల్లి సుగుణాకర్, కొయ్యడ సత్యనారాయణ, వడ్లురి హరికృష్ణ , సత్యజిత్ , ప్రవీణ్,అరుణ్, ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ పాల్గొన్నారు.

# జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపట్టించుకోని ప్రభుత్వం.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు కల్పించాలి.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం.

బిజెపి నాయకులు జల్లా జనార్దన్.

అక్షరవిజేత కోదాడ. ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు జల్ల జనార్దన్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు స్థానిక బిజెపి నాయకులతో కలిసి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలోకనీస వసతులు లేక ప్రజలందరూ ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఆసుపత్రుల్లో వైద్యులను నియమించి ప్రజలందరికీ సరైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని



రంగాల్లో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, మునగాల శీను, వంగల పిచ్చయ్య, నాగేంద్ర చారి, సాయి శర్మ, సంపేట భాగ్యరాజ్, మంచిగంటి సుబ్బారావు, శ్రీనివాసరావు, శివ,కనకమ్మ, కోటమ్మ, నాగేంద్ర చారి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులతో అదనపు కలెక్టర్ సమీక్ష

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010, సీజనల్ వ్యాధులపై ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు పాలనాధికారి స్థానిక సంస్థలు అంకిత్ హాజరై మాట్లాడారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కు అనుగుణంగా నియమ నిబంధనలకు లోబడి ప్రైవేట్ ఆసుపత్రులన్నీ పనిచేయాలని, ప్రతినెలా సమయానికి రిపోర్ట్ చేయడమే కాకుండా డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ ఆధ్వర్యంలో అన్ని ఆసుపత్రులు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి నియంత్రణలో ప్రైవేట్ ఆసుపత్రులన్నీ ప్రభుత్వానికి సహకరిస్తూ వారి రిపోర్టులను తగిన సమయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి చేరవేయాలని సూచించారు. డెంగీ నిర్ధారణ కోసం కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో కేవలం ఆర్డిటి టెస్ట్ ద్వారా పరీక్షించిన తర్వాత డెంగీ నిర్ధారణ అయినట్లు తెలియజేస్తున్నారని అలా కాకుండా డెంగీ నిర్ధారణ కోసం కేవలం ఆర్డిటి ద్వారా పరీక్షలు చేయడమే కాకుండా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎలీషా పరీక్ష నిమిత్తం రిఫర్ చేయాలని ఎలీషా పరీక్ష తర్వాత మాత్రమే డెంగ్యూ నిర్ధారణ అవుతుందన్నారు. జిల్లాలో రోజురోజుకు కొత్తగా డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న తరుణంలో అన్ని ఆసుపత్రుల వైద్యులు తప్పకుండా దీనిపై దృష్టి సారించి డెంగీ నోటిఫికేషన్ను తొందరగా డిఎంహెచ్ఓ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. డెంగీ కేసులు నమోదైన 7 ప్రైవేట్ ఆస్పత్రులను డెంగీ నిర్ధారణ ఆర్డిటి, ఎలీషా పరీక్షలపై ప్రత్యక్షంగా సమీక్షించడం జరిగింది. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో



రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను, ధరల పట్టికను, వైద్యుల, సిబ్బంది యొక్క సమాచారంను, ప్రదర్శించాలని, ల్యాబ్, ఫార్మసీ నుండి ప్రింటెడ్ బిల్స్ మాత్రమే ఇవ్వాలని తెలియజేశారు. నిర్ణీత అగ్నిమాపక పరికరాలు, రోగి నిర్వహణ సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ప్రతి ప్రైవేటు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రం ఏర్పాటు చేయాలని తెలియజేశారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా నమోదవుతున్న డింగీ కేసుల వివరాలు, రోటిన్ ఇమ్యునైజేషన్, యువిన్ కార్యక్రమంపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనతా వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, జిల్లాటీకాల అధికారి డాక్టర్ అశోక్, డబ్ల్యూహెచ్ఓ సర్వేలెన్సు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్ నేగి, ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ దామోదర్ రావు, డాక్టర్ శ్రీశైలం, జిల్లా ఉపా వైద్యాధికారిని నిజామాబాద్ డివిజన్ డాక్టర్ అంజన, బోధన్ డివిజన్ రూప వైద్యాధికారి డాక్టర్ రాజు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినీత్, డిస్టిక్ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్, సీనియర్ వైద్యులు డిఎల్ఎన్ స్వామి, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, మేనేజింగ్ డైరెక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వింత వ్యాధితో కుక్కలు మృతి

కాళ్ళు చేతులు కొట్టుకుంటూ మరణిస్తున్న శునకాలు.

నోటి వెంబడి లాలాజలం కారడం,ఇతర లక్షణాలు

భయపడుతున్న గ్రామస్తులు

సోలిపూర్ గ్రామంలో సంఘటన.

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:కాళ్ళు చేతులు కొట్టుకుంటూ,వింత వ్యాధితో శునకాలు మృతి చెందుతున్న ఘటనతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు... స్థానికులు అందించిన వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం సోలిపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గత రెండు రోజులుగా గ్రామంలో కుక్కలు లాలాజలం కార్చుతూ చనిపోతున్నాయని స్థానికులు తెలిపారు. ఏం జరిగిందో తెలియదు కానీ గత రెండు రోజులుగా ఇదే సంఘటన జరుగుతుందని తెలిపారు. ఎక్కడి కుక్కలు అక్కడ లాలాజలం కార్చుతూ మృత్యువాత పడుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయమై "అక్షరవిజేత" ఆరా తీయగా,గ్రామానికి చెందిన రమేష్ యాదవ్ విస్తూ పోయే నిజాలు తెలిపాడు. కుక్కలు చనిపోతున్న మాట వాస్తవమేనని,ఇది ఏం వ్యాధి తమకు తెలియదని,ఎందుకు చనిపోతున్నాయో కూడా తెలియదని..అవి లాలాజలం కార్చుతూ చనిపోతున్నాయని ఆయన మీడియాతో పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామంలో కుక్కలు ఎక్కడపడితే అక్కడ చనిపోయే ప్రమాదం ఉందని సంబంధిత పశువైద్య అధికారులు,మున్సిపాలిటీ సిబ్బంది ఈ సంఘటనను పరిగణలోకి తీసుకొని ఏం జరుగుతుందో చూడాల్సిన అవసరం



ఉందన్నారు. కుక్కల అకాల మృత్యువాత కారణంగా స్థానికులకు ఏదైనా ప్రమాదం ఉందా? కుక్కల వల్ల ఏదైనా వ్యాధి ప్రబలె ప్రమాదం ఉందా? తెలియాల్సిన అవసరం ఉంది. కుక్కలు ప్రతి ఇంటి దగ్గర లేదా వీధుల్లో నీళ్లున్న ప్రాంతాల్లో సంచరిస్తుంటాయి, ఒకవేళ వాటికి ఏదైనా వింత వ్యాధి సోకితే అది స్ప్రెడ్ అయ్యే అవకాశం ఉంది. తెలియని వ్యాధితో బాధపడుచున్న కుక్కల్లోనూ,ఒకవేళ రేబిస్ వ్యాధి లక్షణాలు అయితే మనుషులలోనూ ఒకే విధమైన లక్షణాలు ఉంటాయి. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము,భయంకరమైన చూపు,తనదైన లోకములో విహరించడం,నోటి వెంబడి లాలాజలం కారడం,గొంతు నొప్పి,ఏమీ మింగలేకపోవడం,నీటిని,ద్రావకాలను



చూస్తే భయపడడం ఇతరులను చూసి భయపడి కరిచేయడం మున్నగునవి. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి వెల్లి పోయి చనిపోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చనిపోవును. ఒకవేల అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చివాడుగా బ్రతుకును. వెంటనే సంబంధిత అధికారులు గ్రామంలో పరిశీలన జరిపి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# బిజేవైయం జిల్లా అధ్యక్షులుగా పానుగంటి సతీష్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** బారతీయ జనత పార్టి యువ మోర్చా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా పానుగంటి సతీష్ రెడ్డి ని నియమిస్తు రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపూరి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిల సూచనలతో నూతన జిల్లా అధ్యక్షుడిగా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన పానుగంటి సతీష్ రెడ్డి ని నియమినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. నిన మొన్నటి వరకు జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి స్థానంలో తనను నియమించినందుకు పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలియజేస్తు జిల్లాలో బిజేవైయం బలోపేతానికి పాటు పడుతానని సతీష్ రెడ్డి అన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావును
# కలిసిన మండల బిజెపి నాయకులు



**అక్షర విజేత గజ్వేల్:** మర్కుక్ మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి మండల బిజెపి నాయకులు బుధవారం రోజున మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు కర్కపట్ల మత్తడి మైసమ్మ భూ సమస్య వివరాలను వివరించారు. మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామ సమీపంలో శ్రీ మత్తడి మైసమ్మ తల్లి దేవాలయంకు గ్రామ సమీపంలోనీ జోడస్ కంపెనీ యాజమాన్యం గతంలో గ్రామ ప్రజల సమక్షంలో ఆలయ నిర్మాణం కు భూమిని కేటాయించింది. కాగా ప్రస్తుతం దేవాలయనీకి కేటాయించిన స్థలాన్ని జోడస్ కంపెనీ యాజమాన్యం ఆక్రమించుకునేందుకు పాల్పడుతుందని,మండల బిజెపి నాయకులు మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు ను కలిసి సమస్యను వెల్లడించారు.సమస్యపై వెంటనే స్పందించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జోడస్ పరిశ్రమ ఆక్రమించుకోవాలనుకుంటున్న ఆలయ భూమిని రద్దు చేసి,తిరిగి దేవాలయంకు కేటాయించాలని కోరారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి దేవాలయముకు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడంతో మండల బిజెపి నాయకులు కరకపట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మర్కుక్ మండల అధ్యక్షుడు పంజా మధు యాదవ్,బిజెపి నాయకులు పాల మహేందర్, అంగడి సురేష్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**అక్షర విజేత కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఎంపీడీవోలు,తహసీల్దార్లతో శాఖల వారీగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాలను సకాలంలో సిద్ధం చేయాలని, ఇప్పటివరకు జిల్లాలో ఆశించిన స్థాయిలో పని జరుగుతుందని అన్నారు.జాబితా తయారీలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామాల పరిధిలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వారంలో రెండుసార్లు తప్పకుండా శానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. డెంగ్యూ, చికెన్ గునియా,వైరల్ ఫీవర్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాలలో తక్కువ ఖర్చుతో ప్రత్యేక ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన మండలాలు దీనిపై దృష్టి సారించాలన్నారు. ఈనెల 31 వరకు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల పరిధిలో ఉన్నటువంటి కోనోకార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పగోడా తదితర మొక్కలను నాటించాలని అధికారులకు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, వాటి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని చెప్పారు. జిల్లాలో మందుల కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చిందని దీని విషయంలో అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, డిపిఓ చంద్రమౌళి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కవితకు బెయిల్ రావడం హర్షనీయం: ఎన్సీ సంతోష్



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్సీ సంతోష్ కవితకు బెయిల్ రావడం హర్షనీయమని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్సీ సంతోష్ విలేకరుల తో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం హర్షణీయమైన విషయమని దీనిని మేము స్వాగతిస్తున్నామని అన్నారు. న్యాయం గెలిచిందని సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎలాంటి అభియోగాలు లేకున్నా ఒక మహిళ అని చూడకుండా ఆరు నెలలు జైల్లో పెట్టడం తన కుటుంబానికి దూరం చేయడం సబబు కాదన్నారు. దేశ ప్రజలకు సిబిఐ, ఈడీ దర్యాప్తు సంస్థల పైన ఎంతో అపారమైన నమ్మకం ఉందని అలాంటి సంస్థలు ఒక్క రూపాయి కూడా రికవరీ చేయకుండా తప్పుడు అభియోగాలు పెట్టారని అందుకు సుప్రీంకోర్టు సరియైన న్యాయం ఇచ్చి బెయిల్ మంజూరు చేయడం ఆ సంస్థలకు చెంపపెట్టు అని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు బిఆర్ఎస్ పార్టీని అంతమొందించాలని కేసులు పెట్టి ఇబ్బంది గురి చేస్తున్నారని అలాంటి కేసులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని భయపడే సమస్య లేదని ఎమ్మెల్సీ కవిత కడిగిన ముత్యం లాగా బయటికి వచ్చారని ఇందుకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో పార్టీ అధినేత కేసిఆర్, హరీష్ రావు, కేటీఆర్, కవిత నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా మా కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కార్యకర్తలతో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,అత్తెలి వెంకటేష్, సతీష్, కొమురవెల్లి ప్రవీణ్, బాకీ స్వామి, కరీం, మల్రి స్వామి, బొజ్జా రవి గౌడ్, సంపత్, పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి మృతి అనుమానాస్పదంగా మంగళవారం రాత్రి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అయితే నిత్యం అత్యంత నిఘా, సెక్యూరిటీ సిబ్బందితో పర్యవేక్షణలో ఉండే జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందడం పట్ల ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. ఆ సమయంలో సదరు వ్యక్తి ఆస్పత్రి ఆవరణలో పడిపోయి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఒకటవ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. అయితే అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందాడని వైద్యులు తెలపడంతో మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712659837, 871259714 నంబర్లకు ఫోన్ చేయవచ్చని ఒకటవ టౌన్ ఎస్.హెచ్.ఓ విజయ్ బాబు సూచించారు. మృతి చెందిన వ్యక్తి ఏదైనా ఆరోగ్య సంబంధిత సమస్యలతో మృతి చెందాడా..? లేదా ఇంకా ఏదైనా కారణాలు ఉన్నాయా అనే విషయాలు తేలాల్సి ఉంది.

# పాము కాటుకు మహిళ మృతి



**అక్షర విజేత కోటనందూరు.** కాకినాడ జిల్లా, కోటనందూరు గ్రామానికి చెందిన గరిశింగు సీత (35) అనే మహిళ పాము కాటుకు గురై మృతి చెందినది. బుధవారం ఉదయం పొలములో వరి నాట్లు వ్యవసాయ పనులకు వెళ్ళగా కాకరాపల్లి గ్రామంలో పాదాలమ్మ చెరువు సమీపంలో పాముకాటుకు గురైనది. ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో చనిపోయినది. చనిపోయిన మహిళకు భర్త నాగబాబు కుమార్తె, కుమారులు కలరు. యవ్వన వయసులో పాము కాటుకు గురై ఆకస్మాత్తుగా మృతి చెందడం వలన ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయినది. ఆ కుటుంబాన్ని కోటనందూరు మండల వైస్ ప్రెసిడెంట్ కొరుప్రోలు రమణమ్మ కృష్ణ, గ్రామ సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు, జనసేన పార్టీ నాయకులు అంకారెడ్డి రాజశేషు, కొరుప్రోలు నాగబాబు తదితరులు పరామర్శించారు.

# ముస్లిం ముసుగులో ఎంఐఎం దాడులు

**హైదరాబాద్** హిందూ దేవాలయంలో దాడులు జరిగాయి. మళ్లీ దాడులు జరిగితే నాలో భద్రకాళీ ని చూస్తారని బీజేపీ నేత మాధవి లత హెచ్చరించారు. ముస్లిం ముసుగులో ఎంఐఎం దాడులు చేస్తుంది. రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో మంచి చేస్తున్నాడు. ఓవైసీ భూ కబ్జాలు చేశాడు. వక్ఫ్ బోర్డ్ భూములు కబ్జా గురి అయ్యాయి. జిహెచ్ఎంసి ఫండ్స్ ఎక్కడికి వెళుతున్నాయి. సౌత్ జోన్ కి ఎక్కువగా వస్తాయి.అవన్నీ ఎంఐఎం అన్న తమ్ముల జేబులోకి వెళుతున్నాయని అన్నారు.రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో అక్రమ కట్టడాలను కూలగొడుతున్నారు. సిఎం రేవంత్ ని బెదిరించడానికి మత ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నం ఓవైసీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు ఎమ్మెల్యే కాలే యాదయ్య.. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి కార్యక్రమానికి హాజరయ్యి,లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,ప్రభుత్వం ద్వారా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు...

# రోడ్డుపై గుంతలను పూడ్చి మట్టి పోయించిన ఎస్ఐ రాజు



అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి గ్రామంలోనీ రోడ్డుపై గల గుంతలను పూడిపించడం జరిగింది ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైనటువంటి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం కు వస్తున్నటువంటి భక్తులు, గ్రామస్తులకు ఇబ్బందిగా మారినటువంటి రోడ్డుపై గల గుంతలను బుధవారం రోజు కొమురవెల్లి ఎస్సై సూచన మేరకు కొమరవెల్లి హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, నర్సింగరావు లు గెస్ట్ హౌస్, ఏపీజీవీబీ బ్యాంక్ ముందుగల గుంతలను మట్టి పోయించి జెసిబి ద్వారా చదును చేయించడం జరిగింది.

# తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవ రెడ్డి

అక్షర విజేత,నారాయణఖేడ్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది కావున ఈరోజు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది మరియు ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి తో పాటు తెలంగాణ రాష్ట్ర మంత్రులు మరియు మన నారాయణఖేడ్ అభివృద్ధి ప్రదాత డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ మరియు వారి తో పాటు సహచర శాసనసభ్యులు పాల్గొన్నారు



# అశ్వారావుపేట రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే మట్టి రవాణా?





## అరికట్టే వారెవరు?

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అక్రమ మట్టితోలకాల పర్వం రోజురోజుకు పెచ్చుమీరుతోంది. రెవెన్యూ అధికారి తహశీల్దార్ అనుమతితోనో లేక జిల్లా మైనింగ్ అధికారి అనుమతితోనో నిర్వహించాల్సిన మట్టితోలకాలు రెవెన్యూ అధికారుల,గుత్తేదారుల రహస్య ఒప్పందాలతోటి మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ ఖజానాల్లోకి వెళ్లడం లేదని, ఇదంతా రెవెన్యూ అధికారులకు గుత్తేదారులకు మధ్య చీకటి ఒప్పందాలు చేసుకొని నీకింత నాకింత అని వాటాలు వేసుకుని మరీ దోచుకుంటున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజా జీవనం కొనసాగాలంటే సహజ వనరులను ఉపయోగించుకోవాల్సిందే కానీ ఆ సహజ వనరులను సరైన పద్ధతిలో చట్టంలో పొందుపరచబడిన నిబంధనలను అనుసరించి ఉపయోగించుకోవడం వలన ఎవరికి నష్టం లేదు. కానీ మేము చెప్పేదే వేదం మేము చేసేదే చట్టం మాకు ఎవరూ సాటి రారు అనే విధంగా అశ్వారావుపేటలో బరితెగించిన మట్టి మాఫియా ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహ నిర్మాణం కోసం అవసరమయ్యే మట్టిని రెవెన్యూ అధికారులు నిబంధనలకు లోబడి అనుమతులు ఇవ్వవచ్చు కదా? నిబంధనలకు లోబడి అనుమతులు ఇస్తే రెవెన్యూ అధికారులకు వచ్చే నష్టం ఏంటి? ప్రభుత్వ ఖజానాకు ఎంతో కొంత ఆదాయం వస్తుంది కదా? అలాకాకుండా రహస్య ఒప్పందాలను కుదుర్చుకొని బల్లకింద చేతులు తడుపుకోవడం ఎందుకు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేరాయి గూడెం లో గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా తెల్లవారుజామున నాలుగు గంటల నుండి అర్ధరాత్రి వరకు ట్రాక్టర్లు మట్టితో తిరుగుతుంటే సామాన్య ప్రజలు, వాహనదారులు, నివాస సముదాయాలు ఎలా జీవనం కొనసాగిస్తాయి అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా మట్టి తోలకాల నిర్వహిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ మేము చర్యలు తీసుకుంటాం అని కల్లబొల్లి మాటలు చెప్పి దాటవేస్తున్నారు తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధన ప్రకారం ఉదయం పది గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకే రహదారుల మీద తోలకాలకు అనుమతులు ఇస్తారని, అలా కాకుండా రేయింబగళ్లు నివాస సముదాయాల నుండి ట్రాక్టర్లు ప్రయాణం చేస్తుంటే భయభ్రాంతులకు గురికావాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. అవినీతి అధికారుల వలన రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో అక్రమాలు జరిగి సామాజిక ఆస్తులు మొత్తం ధ్వంసం అవుతుంటే, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో వాటిని వెలికి తీసే పనులు చేపడుతున్నప్పటికి, గుణపాటాలు నేర్చుకొని నీతివంతమైన పాలన అందించాల్సిన అధికారులు గుత్తేదారులతో రహస్య ఒప్పందాలకు కుదుర్చుకొని నిబంధనలకు పాతరేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అశ్వారావుపేట లో జరుగుతున్న అక్రమాలను గుర్తించి, ప్రజా జీవనానికి అడ్డంకులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి

-హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలు నడిపితేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు

-18 సంవత్సరాలు నిన్ననే మైనర్లు వాహనాలు నడిపితే శిక్షార్హులు

-జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సిపి కల్మేశ్వర్ లు వెల్లడి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి సునీత కుంచాల, రాజీవ్ గాంధీ హనుమంతు, సిపి కల్మేశ్వర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 నుంచి 70 శాతం ద్విచక్ర వాహనాల వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దీనికి కారణం హెల్మెట్లు పెట్టుకోకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లనే అని వారు పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చన్నారు. ఎక్కువగా ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలలో రాంగ్ రూట్ లో ప్రయాణం, సెల్ఫోన్ డ్రైవింగ్ ల వల్ల ప్రమాదాలు జరగడం బాధాకరమన్నారు. దీనివల్ల కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా అన్ని శాఖల అధికారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూనే, హెల్మెట్లను కూడా ధరించాలన్నారు. రాంగ్ రూట్ లో జరుగుతున్న ప్రమాదాలలో తెలంగాణ రెండవ స్థానంలో ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడిపితే శిక్షార్హులని ఆ శిక్ష మీకు కాదని మీ తల్లిదండ్రులకు వర్తిస్తుందని జిల్లా జడ్జి విద్యార్థులకు గుర్తు చేశారు. 18 ఏళ్లు నిండని వారు వాహనాలు నడిపితే మూడేళ్ల జైలు శిక్ష ఉంటుందన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు చిన్న చిన్న పనులకు తమ పిల్లలను మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. వచ్చిరాని డ్రైవింగ్ తో వారు రోడ్డు ప్రమాదాలకు గురైతే ఎవరు నష్టపోతారో ఒకసారి ఆలోచించాలని ఆమె అన్నారు. రోడ్డు ప్రమాదాలు అనేవి ఒక జరిగేవని, కాబట్టి 18 సంవత్సరాలు నిండిన వారు వాహనాలు తమ సరదాల కోసం వాహనాలు నడిపి మీ తల్లితండ్రులకు తీరని లోటు మిగల్చవద్దని ఆమె విద్యార్థులకు కోరారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తాము ఎన్ని చేపట్టిన ఉపయోగం లేదని, ఎవరిది వారికి ముఖ్యంగా మైనర్లకు స్వయంగా అవగాహన వస్తే తప్ప తాము ఎంత చెప్పినా లాభం ఉండదని దయచేసి అర్థం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి నెహ్రూ పార్క్ చౌరస్తా వరకు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి నారాయణ, ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ, ఒకటవ టౌన్ ఎస్.హెచ్.ఓ విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరాజస్వామివారి ఆలయంలో సెప్టెంబరు నెలలో విశేష ఉత్సవాలు

తిరుపతి,తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సెప్టెంబరు నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి.- సెప్టెంబరు 6, 20, 27వ తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. సెప్టెంబరు 04న ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఉభయనాంచారులతో కలిసి శ్రీ గోవిందరాజస్వామివారు భక్తులకు దర్శనం



ఇవ్వనున్నారు. సెప్టెంబరు 13న శ్రీ గోవింద రాజస్వామివారి అలయంలో పత్రోత్సవాలకు అంకురార్పణ- సెప్టెంబరు 14 నుండి 16వ తేదీ వరకు పత్రోత్సవాలు సెప్టెంబరు 18న శ్రీ గోవింద రాజస్వామివారి గరుడ సేవ సెప్టెంబరు 23న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామివ

అక్షర విజేత

# ఇథనాల్ పరిశ్రమ వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో దిలావర్ పూర్, గుండంపల్లి గ్రామాల రైతులు, విద్యావంతులు, ప్రజలు, పరిశ్రమ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇథనాల్ పరిశ్రమ వలన ప్రజలకు ఎటువంటి నష్టం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశ్రమపై రైతులు, గ్రామస్తుల సందేహాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, నీటిపారుదల, అటవీ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇటీవల ఆందోళన చేసిన వారి వాహనాలు జప్తు చేయడం తో పాటు, పలువురి పై కేసులు నమోదు చేశారని గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించారు. పోలీస్ శాఖ అధికారులతో చర్చించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. పరిశ్రమపై మహిళలు, రైతులు, విద్యావంతులు, యువత సందేహాలను, ప్రశ్నలను లిఖిత తహసీల్దార్ స్వాతికి అందించాలని సూచించారు. సందేహాలను శాస్త్రీయంగా పరిశీలించి, తదుపరి సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డివిజనల్ అటవీ శాఖ అధికారి షేక్ ఆదాం నాగిని భాను, డీఆర్వో భుజంగ్ రావ్, డీపీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఎంహెచ్ఓ రాజేందర్, దిలావర్ పూర్, గుండంపల్లి గ్రామస్తులు, రైతులు, విద్యావంతులు, యువత, కాలుష్య నియంత్రణ అధికారులు, ఇథనాల్ పరిశ్రమ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో వైభవంగా శ్రీకృష్ణుడి రథయాత్ర

అక్షర విజేత పటాన్చెరువు పటాన్చెరులో జలగరి ఎట్టయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఎట్టయ్య కుమారుడు దేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఏర్పాటు చేసిన రథయాత్ర తో పటాన్చెరులో వీధులన్నీ శోభాయమానంగా మారాయి, తీరొక్క విద్యుత్ దీపాలతో కళాకారుల ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలు, డప్పు సప్పులతో దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు చేసిన నృత్యాలతో శ్రీకృష్ణ రథయాత్ర వైభవంగా ముందుకు సాగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, గత 15 సంవత్సరాలుగా ఎట్టయ్య గారి ఆధ్వర్యంలో రథయాత్ర జరుగుతుందని వారి కుటుంబంపై శ్రీకృష్ణుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలపై కూడా ఉండాలని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన హైడ్రా చెరువులు కుంటలు కబ్జాలపై కొరడా జూడిపిస్తుందని ఐడ్రాకు మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నీలం మధు ముదిరాజ్ అన్నారు ,పటాన్చెరువు కు చెందిన పుర ప్రముఖులు అందరూ హాజరై ఈ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి

అక్షర విజేత, ఆగస్టు 28 (సికింద్రాబాద్ ప్రతినిధి)వినాయక చవితి వేడుకలలో ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని బోయిన్పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి వెల్లడించారు. నేడు బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండప నిర్వాహకులతో అశోక గార్డెన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం బోయిన్పల్లిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతాయని దానికి అనుగుణంగా పోలీసులు సైతం భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అస్మత్ పెట్ చెరువు లో నిమజ్జన వేడుకలకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ నవరాత్రి వేడుకలు ప్రతి ఒక్కరు నిబద్ధతతో జరుపుకోవాలని, అదేవిధంగా పోలీసులకు సహకరించాలని సూచించారు. బోయిన్పల్లి పరిధిలో ప్రతి మండపాన్ని జియో ట్యాగ్ చేసి మానిటరింగ్ చేయడమే కాకుండా గస్తీ నీ నిర్వహిస్తామని, విగ్రహాన్ని పెట్టే ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలని వారికి సూచించారు. ఈసారి కూడా ఎట్టి పరిస్థితిలో డీజే అనుమతించబోమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి ఎస్సై లు వి.శివ శంకర్, ఎస్సై హిమ పాల్గొన్నారు



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా విధించిన కోర్టు.

అక్షర విజేత కోటనందూరు.కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా వారిని ఈరోజు అనగా బుధవారం తుని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించి ఒక్కరోజు కమ్యూనిటీ సర్వీస్ శిక్ష విధించినట్లు కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ తెలియజేశారు.



# మైనర్ బాలురను అడిక్షన్ సెంటర్లో కౌన్సిలింగ్

అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజున నమోదైనటువంటి గంజాయి కేసులో భాగంగా ఇద్దరు మైనర్ బాలురు ఉండగా వారిని బుధవారం రోజున కొమురవెల్లి ఎస్సై సిద్దిపేటలో నూతనంగా ఏర్పడినటువంటి అడిక్షన్ సెంటర్లో కౌన్సిలింగ్ గురించి జాయిన్ చేయడం జరిగింది. కావున గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని ఎస్సై రాజు గౌడ్ తెలపడం జరిగింది.

# ఘనంగా ఉట్లు కొట్టుడు వేడుకలు

ఉట్లు కొట్టుటలో ఆంతర్యం ఏమిటి?



అక్షర విజేత: నర్సింహుల పేట హిందువులు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో శ్రీకృష్ణ అష్టమి ఒకటి. ఈ పర్వదినాన్నే కృష్ణాష్టమి, అష్టమి రోహిణి, గోకులాష్టమి అని పిలుస్తారు. శ్రావణమాసంలో వచ్చే కృష్ణాష్టమి పండుగకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. కృష్ణాష్టమి పండుగ రోజును పురస్కరించుకొని వేద పండితుల యొక్క సూచనల మేరకు గురువారం రాత్రి 8:30 గంటల సమయంలో నర్సింహులపేట మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద,యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకల నిర్వహన ఏర్పాట్లు చేశారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. సురేష్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అధ్యక్షులు రేఖ ఐలయ్య, మాజీ అధ్యక్షులు ఎల్లావుల ఉప్పలయ్య సంయుక్తంగా,ఉట్లు కొట్టుటలోని ప్రాశస్త్యం వివరించారు. అసలు శ్రీకృష్ణాష్టమికి ఉట్లు ఎందుకు కొడతారో ఇప్పటి తరం వారికి చాలామందికి తెలియదు ఇదో ధర్మసందేహంగా ఉంటుంది సాధారణంగా శ్రీకృష్ణుడు చిన్నతనంలో ఉండగా పలువురిఇళ్లలోకి ప్రవేశించి పాలు పెరుగును దొంగతనం చేసేవాడు. అయితే ఆ రోజుల్లో చిలిపి కృష్ణుడి ఆగడాల నుంచి తప్పించుకోవడానికి తమ పాలు పెరుగును ఉట్టిలో పెట్టి అందకుండా పైన కట్టేవాళ్లు కృష్ణుడు చాలా చిలిపిగాతన స్నేహితులను ఒంగోపెట్టి వాళ్ల పైకి ఎక్కి ఉట్టిలోని పాలు పెరుగు మీగడను దొంగతనం చేసి తినేవాడు. బుల్లి కృష్ణుడి చిలిపి చేష్టలను స్మరించుకుంటూ ఉట్టిలో మట్టికుండ ఉంచి దానిలో పాలు పెరుగుతో పాటు పసుపు కొమ్ములను వేసి ఉట్టి పగలగొట్టి యాదవ వంశీయులు సంతోషపడతారని ఆంతర్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు కోడినర్సయ్య, రేఖ ఉపేందర్ రేఖ అనిల్ నిమ్మల శ్రీను, మర్రి జంపయ్య కోడి సోమయ్య కోడి ఐలయ్య వంగ సతీష్ సూరబోయిన కృష్ణమూర్తి సురబోయిన మల్లయ్య రేఖ నాగయ్య భారీ రమేష్ సురబోయిన సందీప్ తదితరులు పాల్గొన్నారు

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com